APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 17-01-2025 | సంపుటి : 15 | సంచిక : 185 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేష్



కోటి దాటిన టిడిపి కార్యకర్తల సభ్యత్వం 2




భారత్‌లో భారీగా పెరిగిన ఇంటర్నెట్ వాడకం 2



## అన్నింటికీ ఆన్సర్!

- ఎసిబి అడిగిన ప్రశ్నలనే తిప్పితిప్పి అడిగారు
- తప్పు చేయలేదు..చేయబోను కూడా
- లై డిటెక్టర్ పరీక్షలకు రేవంత్ రెడ్డి సిద్ధమా
- మరోమారు విచారణకు పిలిస్తే వస్తా
- ఇడి ఇచారణ అనంతరం మీడియాతో కెటిఆర్

**హైదరాబాద్- నీలగిరివార్త :**
ఏసీబీ అధికారులు అడిగిన ప్రశ్నలనే.. తాజాగా ఈడీ అధికారులు తిప్పితిప్పి అడిగారని మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. దాదాపు 7గంటల పాటు ఈడీ విచారణ అనంతరం కార్యాలయం నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం.. రేవంత్‌రెడ్డి సిద్ధమా అని ప్రశ్నించారు. కోర్టులు, జడ్జిలపై నమ్మకం ఉందని, న్యాయమే గెలుస్తుందని వ్యాఖ్యానించారు. తప్పు చేయలేదు.. చేయబోను. తప్పు చేశానని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం అని కేటీఆర్ తెలిపారు. 'రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే నాపై తప్పుడు కేసులు పెట్టారు. దర్యాప్తు సంస్థలు, విచారణ అధికారులపై ఉన్న గౌరవంతో ఏ తప్పు చేయకపోయినా ఏసీబీ, ఈడీ విచారణకు హాజరయ్యా. రెండు సంస్థలు కూడా ఒకే రకమైన ప్రశ్నలు తిప్పి తిప్పి అడిగారు. అన్నింటికీ సమాధానమిచ్చా. ఎన్నిసార్లు పిలిచినా విచారణకు వస్తా.. ఎన్ని ప్రశ్నలు వేసినా సమాధానాలు చెబుతా. భారత రాజ్యాంగం,

మిగతా 2వ పేజీలో...

# వేటు వేయండి!

- పార్టీ పిరాయింపుదారులపై బీఆర్ఎస్ న్యాయపోరాటం
- ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టులో అనర్హత పిటిషన్
- స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలని ధర్మాసనానికి విజ్ఞప్తి

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత విషయంలో సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ పార్టీ రెండు పిటిషన్లు దాఖలు చేసింది. 10 మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసిన 9 నెలలు అవుతున్నా.. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని బీఆర్ఎస్ పేర్కొంది. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలే యాదయ్య, డాక్టర్ సంజయ్, అరికెపూడి గాంధీ, ప్రకాశ్ గౌడ్, మహిపాల్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిపై రిట్ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు తీర్పు ఇచ్చి 6 నెలలైనా ఇప్పటికీ స్పీకర్ చర్యలకు ఉపక్రమించలేదని కోర్టుకు బీఆర్ఎస్ తెలిపింది. కనీసం నోటీసు కూడా ఇవ్వలేదని పిటిషన్‌లో బీఆర్ఎస్ పేర్కొంది. గతంలో కేశం మేఘా చంద్ర కేసులో ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోర్టును బీఆర్ఎస్ కోరింది. పార్టీల ఫిర్యాదులపై స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం చెప్పా లని కేశం





మేఘా చంద్ర కేసులో తీర్పు వచ్చిందని గుర్తు చేసింది. మేఘా చంద్ర కేసు తీర్పుకు అనుగుణంగా స్పీకర్ నిర్ణయం తీసుకోవట్లేదని బీఆర్ఎస్ తెలిపింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలివ్వాలని బీఆర్ఎస్ విజ్ఞప్తి చేసింది.కారు గుర్తుపై గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ భారాస సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పది మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసి 9 నెలలవుతున్నా స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొంది. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు

మిగతా 2వ పేజీలో...



## ఢిల్లీ పర్యటనలో బిజీగా సిఎం రేవంత్

- కేంద్రమంత్రులతో వరుస భేటీలు
- అటవీభూముల బదలాయింపుపై భూపేంద్రయాదవ్‌తో ప్రస్తావన

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులు భూపేందర్ యాదవ్, కుమారస్వామితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. రీజనల్ రింగ్ రోడ్, పర్యాటక శాఖకు సంబంధించి కొన్ని అటవీ భూముల నుంచి అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే పంపించిన ప్రతిపాదనలను..వారితో చర్చించారు. ఇప్పటికే పంపించిన ప్రతిపాదనలను వెంటనే క్లియర్ చేయాలని భూపేందర్ యాదవ్‌ను సీఎం రేవంత్, మంత్రి కొండా సురేఖ కోరారు. దీనికి భూపేంద్ర యాదవ్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకి అవకాశాలు, భారీ పరిశ్రమలకు సంబంధించి ప్రోత్సాహకాల కోసం కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామిని కోరినట్టు తెలుస్తోంది.కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ తో భేటీ అయిన ముఖ్యమంత్రి

మిగతా 2వ పేజీలో...

## 2.4ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

- తలసరి ఆదాయం.. అప్పటికి రూ.58.14 లక్షలు
- పి-4 భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్
- ఆదాయం పెంచి రాష్ట్ర గతిని మార్చే ప్రయత్నం
- గతంలో ఐటి అంటే ఎగతాళి చేశారు
- గత ఐదేళ్లలో పారిశ్రామికవేత్తలు పారిపోయేలా చేశారు
- పోలవరం ప్రాజెక్టును గోదాట్లో కలిపేశారు
- మీడియా సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి- నీలగిరివార్త :**
2047 నాటికి రాష్ట్రాన్ని 2.4ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు. ప్రస్తుతం



రూ. 2.68లక్షలుగా ఉన్న తలసరి ఆదాయం.. అప్పటికి రూ. 58.14లక్షలు అవుతుందని తెలిపారు. గత ఐదేళ్లలో ఎవరికీ స్వేచ్ఛ లేకుండా చేశారని, పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వదిలి పారిపోయేలా చేశారని చంద్రబాబు విమర్శించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర వృద్ధిరేటుపై ప్రజెంటేషన్ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో అమరావతిని భ్రష్టుపట్టించారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పీ4 భవిష్యత్తులో ఒక గేమ్ చేంజర్ అవుతుందని.. గతంలో పీ 3 సంపద సృష్టించిందన్నారు. ఇండియా 1 నుంచి 2 శాతం గ్రోత్ చేయడం వల్ల దాన్ని హిందూ గ్రోత్ రేట్ అని ఎగతాళి చేశారన్నారు. ప్రజల్ని భాగస్వాములను చేయాలనేది తమ లక్ష్యమని స్పష్టం

మిగతా 2వ పేజీలో...

## కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

- ఇస్రో మూడో లాంచ్‌ప్యాడ్ ఏర్పాటుకు ఆమోదం
- సుమారు 3985 కోట్ల ఖర్చుతో నిర్మాణం
- కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త
- 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేబినేట్ నిర్ణయం
- వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
పరిశోధన రంగంలో దూసుకుపోతున్న ఇస్రోకు కేంద్రం అండగా నిలచింది. ఆర్థికంగా మరిన్ని పరిశోధనలు చేసేందుకు నిధులు కేటాయించింది. భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలో మూడవ లాంచ్‌ప్యాడ్‌ను నిర్మించేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. కేబినేట్‌లో తీసుకున్న నిర్ణయాన్ని మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. మూడవ లాంచ్‌ప్యాడ్ ద్వారా నెక్ట్స్ జనరేషన్ లాంచ్ వెహికిల్స్(ఎన్జీఎల్వీ)ను ప్రయోగించనున్నారు. ఎన్జీఎల్వీ రాకెట్లు భారీ శాటిలైట్లను కక్ష్యలోకి మోసుకెళ్లగలవని ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఢిల్లీలో ఆయన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. నాలుగేళ్లలో లాంచ్‌ప్యాడ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సుమారు 3985 కోట్ల ఖర్చుతో ఆ కేంద్రాన్ని నిర్మించనున్నట్లు వెల్లడించారు. రోదసి ప్రయోగాలకు చెందిన మౌలిక సదుపాయాల కల్పనలో ఇదొక ముఖ్యమైన మైలురాయిగా మారనున్నట్లు ఆయన చెప్పారు. మొదటి, రెండవ లాంచ్‌ప్యాడ్లతో పోలిస్తే .. మూడవ లాంచ్‌ప్యాడ అధిక సామర్థ్యంతో ఉండనున్నట్లు చెప్పారు. ఇకపోతే ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కేంద్రం శుభవార్త చెప్పింది. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని గురువారం కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకున్నది. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం జనవరి 2016లో అమలులోకి తీసుకువచ్చిన 7వ వేతన సంఘం సిఫార్సులు ఈ ఏడాది డిసెంబర్ 31తో ముగియనున్నాయి. ఎనిమిదో వేతన సంఘం వచ్చే ఏడాది జనవరి ఒకటి నుంచి అమలులోకి రానున్నాయి. వేతన సంఘం సిఫారసుల మేరకు ఉద్యోగులకు వేతనాలు పెరగనున్నాయి. వేతనం

మిగతా 2వ పేజీలో...

## నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి

- కత్తితో పొడిచిన దుండగుడు
- అనుమానాస్పద వ్యక్తి తచ్చాడుతుండగా అడ్డుకున్న సైఫ్
- తప్పించుకునే ప్రయత్నంలో కత్తితో దాడి
- హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు
- ప్రాణాపాయం లేదని ప్రకటించిన వైద్యులు



**ముంబై- నీలగిరివార్త :**
బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై జరిగిన దాడి సంచలనంగా మారింది. గురువారం తెల్లవారుజామున ముంబైలోని తన ఇంటి వద్ద ఓ ఆగంతకుడు కత్తితో దాడి చేయడంతో అతడు తీవ్రంగా గాయపడ్డారని అధికారులు తెలిపారు. సైఫ్ అలీఖాన్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సైఫ్ అలీ ఖాన్ ముంబైలోని తన ఇంట్లో 11వ అంతస్తులో నిద్రిస్తుండగా అనుమానాస్పద శబ్దాలు రావడంతో అతనికి మేలుకువ వచ్చింది. ఓ వ్యక్తి ఇంట్లో దొంగతనానికి యత్నించగా సైఫ్ అతడిని పట్టుకోబోయాడు.. అయితే, ఆ దుండగుడు సైఫ్ నుండి తప్పించుకోవడానికి ప్రయత్నించాడు. ఈ ఘటనలో ఇద్దరి మధ్య తోపులాట జరిగింది. ఈ ఘటన గురువారం తెల్లవారుజామున

మిగతా 2వ పేజీలో...

## ఇస్రో.. విశ్వవిన్యాసం

- డాకింగ్ ప్రక్రియ విజయవంతం
- ఈ సక్సెస్‌తో నాలుగో స్థానంలో ఇండియా
- 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా ప్లాన్
- 2040 నాటికి చంద్ర మండలానికి మనుషులను పంపాలని యోచన

**హైదరాబాద్- నీలగిరివార్త :**
ఇస్రో ప్రయోగించిన రెండు ఉపగ్రహాలు గురువారం అంతరిక్షంలో అనుసంధానం అయ్యాయి. స్పేడెక్స్ డాకింగ్ ప్రక్రియ విజయవంతమైనట్లు ఇవాళ ఇస్రో ప్రకటించింది. ఇది చరిత్రాత్మక సందర్భమని ఇస్రో తన ట్వీట్‌లో వెల్లడించింది. సుమారు



15 మీటర్ల దూరం నుంచి 3 మీటర్ల దూరం వరకు రెండు శాటిలైట్లను తీసుకువచ్చేందుకు ఇస్రో పలు ప్రయత్నాలు చేపట్టింది. రెండు సార్లు డాకింగ్ ప్రాసెస్‌ను వాయిదా కూడా వేసింది. కానీ గురువారం ఆ ప్రక్రియను విజయవంతంగా ముగించింది. డాకింగ్ స్టంట్‌లో సక్సెస్ కావడంతో.. ఆ ప్రక్రియను చేపట్టిన నాలుగవ దేశంగా ఇండియా నిలిచింది. భారత ప్రధాని మోదీ.. ఇస్రో టీమ్‌కు కంగ్రాట్స్ కూడా తెలిపారు. డిసెంబర్ 30వ తేదీన 220 కేజీల బరువున్న రెండు శాటిలైట్లను నింగిలోకి పంపింది ఇస్రో. 450 కిలోమీటర్ల దూరంలో ఉన్న కక్ష్యలోకి ఆ ఉపగ్రహాలు వెళ్లాయి. ఆ తర్వాత ఆ రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసేందుకు ఇస్రో ప్రయత్నాలు చేపట్టింది. తొలుత జనవరి 7, ఆ తర్వాత జనవరి 9వ తేదీల్లో డాకింగ్ ప్రాసెస్‌కు ప్రయత్నించింది. కానీ రెండు ప్రయత్నాలను వాయిదా వేయాల్సి వచ్చింది. ఇంతకీ డాకింగ్ ఎలా చేస్తారో తెలుసుకుందాం. వేగంగా వెళ్తున్న రెండు స్పేస్‌క్రాఫ్ట్‌లను.. ఒకే కక్ష్యలో దగ్గరకు తీసుకువస్తారు. మాన్యువల్‌గా లేదా ఆటోమెటిక్‌గా ఆ ప్రక్రియను చేపడుతారు. ఆ తర్వాత రెండు ఉపగ్రహాలు లేదా స్పేస్‌క్రాఫ్ట్‌లు.. అంతరిక్షంలో ఒక్కటవుతాయి. ఆ అనుసంధాన ప్రక్రియను డాకింగ్ అని పిలుస్తారు. ఒకవేళ భారీ పేలోడ్లను నింగిలోకి ఒకేసారి మోసుకెళ్లలేని

మిగతా 2వ పేజీలో...



## నాకు సొంతంగా ఇల్లు, కారు లేదు

**ఆస్తుల వివరాలు వెల్లడించిన కేజ్రీవాల్**

**ఢిల్లీ- నీలగిరివార్త :**
ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తన ఆస్తుల వివరాలను వెల్లడించారు. తనకు సొంతంగా ఇల్లు, కారు లేదని కేజ్రీ ప్రకటించారు. తాను 14 క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నట్లు వెల్లడించారు. తనకు మొత్తం రూ. 1.73 కోట్ల ఆస్తులు ఉన్నట్లు అఫిడవిట్‌లో కేజ్రీవాల్

మిగతా 2వ పేజీలో...



## ఏనుగు రవీందర్ రెడ్డి నియామకం..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**
సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ జనరల్ సెక్రటరీగా సీనియర్ నాయకులు ఏనుగు రవీందర్ రెడ్డిని నియమించారు. ఐ.ఎన్.టి.యు.సి జనరల్ సెక్రటరీ, రాష్ట్ర కనీసవేతనాల కమిటి బోర్డు చైర్మన్ బి.జనక్ ప్రసాద్ గురువారం నియామక పత్రాన్ని మందమర్రి కేంద్రంగా రవీందర్ రెడ్డికి అందజేశారు. కార్మికుల హక్కుల కోసం జరిగిన ఉద్యమాలలో ఏనుగు రవీందర్ రెడ్డి ముందు నిలిచిన సందర్భాలు లేకపోలేదు. అక్రమ అరెస్టులు, కేసులు, నిర్బంధాలను రవీందర్ ఎదురుకున్నారు. సామాన్య స్థాయి నుంచి ఎదిగిన వ్యక్తిగా కార్మిక శక్తిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా, సీనియర్ నాయకుడిగా కోల్ బెల్ట్ ప్రజలు, రాజకీయ నాయకుల మనసులను రవీందర్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ఏనుగు రవీందర్ రెడ్డి తన నియామకం పట్ల ఐ.ఎన్.టి.యు.సి ఆల్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవ రెడ్డి, రాష్ట్ర కనీసవేతనాల కమిటి బోర్డు చైర్మన్ బి.జనక్ ప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలుపుతూ కార్మికుల యోగక్షేమాలే దెయ్యంగా పనులు చేస్తానని అన్నారు. కార్మిక సంఘం నాయకులు కంపెల్లి సమ్మయ్య, శంకర్ రావు తదితరులు ఉన్నారు.




## బహుమతులు అందజేసిన అంజనీపుత్ర..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**
మంచిర్యాల ప్రీమియర్ లీగ్ విజేతకు లక్ష రూపాయలు ప్రైజ్ మనీ గురువారం అంజనీపుత్ర యాజమాన్యం అందజేసింది. జిల్లా కేంద్రంలోని శివాజీ మైదానంలో గత పది రోజులగా జరగుతున్న యం పి ఎల్ సీజన్ 2 క్రికెట్ పోటీలు గురువారం ముగుస్తాయి. పోటీలో విజేతలుగా నిలిచిన గుడిపేట్ బృందానికి లక్ష రూపాయలు ప్రైజ్ మనీ అంజనీపుత్ర అధినేత గుర్రాల శ్రీదర్, ఎండి పిల్లి రవి లు అందజేశారు. రన్నర్స్ గా గెలిచిన బృందానికి వసుధ ఆసుపత్రి సన్నీ పటేల్, కెల్విన్ ఆసుపత్రి కొమ్ము శ్రీనివాస్, చంద్రమోహన్ గౌడ్ ల చేతుల మీదుగా 50 వేల రూపాయల నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భగా గుర్రాల శ్రీదర్ మాట్లాడుతూ ఐపీల్ తరహాలో టోర్నమెంట్ నిర్వహించిన గురూస్ క్రికెట్ అకాడమీ నిర్వాహకులు దుర్గా ప్రసాద్, బింగి శివకిరణ్, వైద్య ప్రశాంత్, శ్రీనివాస్, బొంతల శివ, కోకాకోలా లక్ష్మణ్, సంతోష్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో అంజనీపుత్ర ఏక్సిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం ఇతర డైరెక్టర్లు పాల్గొన్నారు.

## భారత్‌లో భారీగా పెరిగిన ఇంటర్నెట్ వాడకం

**యూజర్ల సంఖ్య 90 కోట్లను దాటుతుందని అంచనా**




**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
భారతదేశంలో రికార్డు స్థాయిలో ఇంటర్నెట్ యూజర్లు పెరుగుతున్నారు. 2025 నాటికి దేశంలో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య 90 కోట్లను దాటుతుందని గురువారం ఒక నివేదిక వెల్లడించింది. డిజిటల్ కంటెంట్ కోసం దేశంలోని ప్రాంతీయ భాషల వినియోగం పెరుగుతుండటం ఇంటర్నెట్ యూజర్ల పెరుగుదలకు కారణంగా ఉందని చెప్పింది. ఇండియాలో 2024 నాటికి ఈ సంఖ్య 88.6 కోట్లకు చేరుకుంది. గత ఏడాదితో పోలిస్తే 8 శాతం బలమైన వృద్ధిని సూచిస్తుంది. ఇంటర్నెట్ అండ్ మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ,మరియు కాంటార్ నివేదిక ప్రకారం, 488 మిలియన్ల వినియోగదారులతో గ్రామీణ భారతదేశం ఈ వృద్ధికి నాయకత్వం వహిస్తుంది. మొత్తం ఇంటర్నెట్ యూజర్లలో గ్రామీణ వినియోగదారులు 55 శాతం వాటాని కలిగి ఉన్నారు. దాదాపుగా అందరు యూజర్లు, అంటే 98 శాతం మంది భారతీయ భాషల్లో కంటెంట్‌ని యాక్సెస్ చేశారు. తమిళం, తెలుగు, మలయాళం వంటి భాషల్లో విస్తృతమైన కంటెంట్ ఉండటం కారణంగా అత్యంత ప్రజాదరణ లభిస్తోంది.పట్టణ ఇంటర్నెట్ యూజర్లలో సగానికి పైగా అంటే, 57 శాతం మంది ప్రాంతీయ భాషల్లో కంటెంట్‌ని ఇష్టపడుతున్నారు. ఇది అన్ని ప్లాట్‌ఫారమ్స్‌లో స్థానిక భాష కంటెంట్‌కి పెరుగుతున్న డిమాండ్‌ని చూపిస్తోందని నివేదిక పేర్కొంది. గతేడాది నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గేమ్ ఛేంజర్‌గా మారింది. ప్రతీ 10 మంది ఇంటర్నెట్ యూజర్లలో 9 మంది ఏఐ ఎంబెడెడ్ కలిగిన యాప్స్‌ని వాడుతున్నారు. భారతదేశంలో జెండర్ గ్యాప్ కూడా తగ్గుతోందని, మొత్తం ఇంటర్నెట్ యూజర్లలో 47 శాతం మంది మహిళలు ఉన్నారు. ఓటీటీ వీడియో, మ్యూజిక్ స్ట్రీమింగ్, ఆన్‌లైన్ కమ్యూనికేషన్, సోషల్ మీడియా వినియోగం వంటి కార్యకలాపాలతో గ్రామీణ భారతం ఆధిపత్యం చెలాయిస్తోంది. ఈ వర్గాలు పట్టణ వినియోగదారుల్ని మించిపోయారు. 2023 మరియు 2024 మధ్య 54 శాతం పెరిగిన స్మార్ట్ టీవీలు మరియు స్మార్ట్ స్పీకర్లు వంటి సాంప్రదాయేతర పరికరాల స్వీకరణలో అర్బన్ ఇండియా ముందుంది. ఇదే సమయంలో పట్టణ, గ్రామీణ జనాభాలో ఇంటర్నెట్ యాక్సెస్ చేయడానికి మొబైల్ ఫోన్స్ అనేవి ప్రాథమిక మార్గంగా ఉన్నాయని నివేదిక పేర్కొంది.

# కోటి దాటిన టిడిపి కార్యకర్తల సభ్యత్వం

- **ఎన్టీఆర్ పెట్టిన ముహూర్తం బలమైనది**
- **కార్యకర్తలకు లోకేశ్ భావోద్వేగ లేఖ**

**అమరావతి- నీలగిరివార్త :**
తెలుగుదేశం పార్టీ సరికొత్త చరిత్ర సృష్టించింది. పార్టీ సభ్యత్వాల సంఖ్య 1,00,52,598 తో రికార్డు సృష్టించింది. కోటి సభ్యత్వాల మార్క్ దాటిన సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ లేఖ రాశారు. కార్యకర్తే అధినేత అంటూ ప్రశంసించారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు పార్టీ పెట్టిన ముహూర్త బలం చాలా గట్టిదని పేర్కొన్నారు. నాడు ఒక్కరితో ప్రారంభమైన ప్రయాణం నేడు కోటి మందితో అతి పెద్ద కుటుంబంగా మారిందని వ్యాఖ్యానించారు. సభ్యత్వం తీసుకొని తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులుగా చేరిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామగ్రామాన ఒక పండగలా నిర్వహించారని ప్రశంసించారు. ఊరూవాడా జై టీడీపీ నినాదాలతో



హోరెత్తించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అండమాన్‌తో సహా అనేక ప్రాంతాల్లో ఉన్న తెలుగు వారు, వివిధ దేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వాములయ్యారని తెలిపారు. గత రికార్డులు తిరగ రాస్తూ కోటి సభ్యత్వాలతో సరికొత్త చరిత్ర సృష్టించామని హర్షం వ్యక్తం చేశారు.సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కార్యకర్తలు, నాయకులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం, బలగం.. పసుపు జెండా అంటే మనకు ఒక ఎమోషన్ అని వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రత్యర్థులు ఉన్మాదుల్లా మీద పడుతుంటే మీసం మెలేసి, తొడకొట్టి జై చంద్రబాబు అన్న అంజిరెడ్డి తాత తెగువ తనకు నిత్యస్ఫూర్తి అని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో బూత్ ఏజెంట్‌గా ఉండటానికి వీలు లేదని ప్రత్యర్థి మూకలు గొడ్డలి వేటు వేసినా రక్తపు గాయాలతోనే పోలింగ్ బూత్‌లో కూర్చొని రిగ్గింగ్ అడ్డుకున్న ఉక్కు మహిళ మంజుల గారి ధైర్యం గురించి గుర్తుచేసుకున్న ప్రతిసారి తనకు గర్వంగా ఉంటుందని అన్నారు. ఏమి ఇచ్చినా, ఎన్ని జన్మలెత్తినా కార్యకర్తల రుణం తీర్చుకోలేనిదని అన్నారు. దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం టీడీపీకి మాత్రమే సొంతమని అన్నారు. ఏ పార్టీ ఇవ్వని గౌరవం తెలుగుదేశం పార్టీ తమ కార్యకర్తలకు ఇస్తుందని చెప్పారు. టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీలో ఏ ముఖ్యమైన నిర్ణయం తీసుకోవాలన్నా కార్యకర్తలతో చర్చించిన తరువాతే ప్రకటిస్తారని గుర్తు చేశారు.

# అగ్రభాగాన కోల్‌బెల్ట్ ఫ్యూడలిజం

- **ఆస్తుల కోసం చాపకింద నీరులా అరాచకం..**
- **వీధి రౌడీలచే విధివిధానాలు అమలు**
- **వ్యక్తిగత గుర్తింపు కోసం సాహిత్యం పేరుతో సమరం..**
- **పాలకుల అండ అవినీతి అధికారుల తీరే ప్రజలకు పరాకాష్ట..**





**నీలగిరి వార్త ఇన్వెస్టిగేషన్ బ్యూరో అనిల్ భగత్ :**
దశాబ్దాల క్రితం వెట్టిచాకిరి, శ్రమదోపిడీ, భూసామ్య వ్యవస్థల పై తిరుగుబాటు, గూండాయిజం, కార్మికుల సమస్యలు పరిష్కారం పేరుతో రాడికల్స్, రైతు కూలి, కార్మిక సంఘాలు, సింగరేణి కార్మిక సమాఖ్య సికాస, పీపుల్స్ వార్, ఫణిబాగ్చి గ్రూప్స్ పుట్టుకొచ్చాయి. సిర్పూర్ సీర్ సిల్క్, మాధారం, బెల్లంపల్లి, మందమర్రి, రామకృష్ణపూర్, శ్రీరాంపూర్, గోదావరిఖని, పెద్దపల్లి, చెన్నూర్, కేంద్రాలుగా రెండు దశాబ్దాల పాటు ఉద్యమ కార్యకలాపాలను కొనసాగించిందని నల్ల నేల చరిత్ర చెబుతోంది. అదే క్రమంలో వారివారి నడుమ చోటుచేసుకున్న వర్గాలు వర్గ పోరాటాలతో కోల్ బెల్ట్ వ్యాప్తంగా జరిగిన కోవర్ట్ ఆపరేషన్స్ తో నాటి ఆయా ఉద్యమ సంస్థలు స్థానికంగా నామరూపాలు లేకుండా పోయాయి అనేది జగమెరిగిన సత్యం. కిడ్నాప్ లు, హత్యలు, బెదిరింపులు, డబ్బు వసూల పరువం, తారాస్థాయికి చేరడం, రిక్రుట్మెంట్స్ పేరిట యువతను లోబర్చుకోవడంతో ప్రభుత్వాల ఉక్కుపాదం, పోలీస్ ఏంకౌంటర్ లతో నల్ల నేల ఎరుపురంగు దాల్చింది. అమరత్వం రమణీయమైనదని అది కాలాన్ని కౌగలించుకుని మరో సుందర సమతా ప్రపంచాన్ని వాగ్దానం చేస్తుందని కీర్తించిన శివసాగర్ మాటలను వంటబట్టించుకున్న వారు ఉద్యమ బాటలో ప్రమాదవశాత్తు కావచ్చు అనారోగ్యంతో కావచ్చు లేక ఏంకౌంటర్లు కావచ్చు చనిపోయిన వారి సంఖ్య వందకు పైగానే ఉంటుంది.



ఆస్తుల కోసం చాపకింద నీరులా అరాచకలు, వీధి

**రౌడీలచే విధివిధానాలు అమలు..**

ఫ్యూడలిజం, కోల్ బెల్ట్ రౌడీయిజం పై తిరుగుబాటు చేసిన అనే కీర్తి ముట్టగట్టుకున్న మృతి చెందిన మావోయిస్టుల కుటుంబాలకు చెందిన కొందరు అందరూ కాదు కొందరు వ్యక్తులు. చనిపోయిన మావోయిస్టుల పరిచయస్థులు, బంధువులు, సంహితులు, సానుభూతి పరులు, మాజీ మావోయిస్టులు కొందరు, ప్రభుత్వ ఉద్యోగులు, అవినీతి అధికారులు, బాధ్యత గల వ్యక్తులు కోల్ బెల్ట్ కోటీశ్వరులుగా, లక్షదికారులుగా అవతరించారు. మరికొందరు రాజకీయ పార్టీల నాయకులు సృష్టించిన నేతలుగా, ముఖ్య అనుచరులుగా ఉంటే ఇంకొందరు పైకి చూడ పేదరికంలో ఉన్న స్థానికంగా సిస్టం కంట్రోల్ చేయగల సామర్థ్యం సొంతం చేసుకున్నారు. పోలీస్ స్టేషన్లోనే పెద్ద పంచాయితీలు చేయడం, ప్రభుత్వ ఉద్యోగులుగా ఉంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా విష సంస్కృతికి బీజాలు వేస్తూ అత్యంత శక్తివంతమైన వ్యక్తులుగా కనిపిస్తు నేటి రేపటి తారలను దిగజారుస్తూ గూఢచర్యం పేరుతో కోల్ బెల్ట్ ప్రాంతానికే గుండెపోటుగా తయారయ్యారు. సమాజంలో వారికి అడ్డు అనుకునే వారి పై విష ప్రచారం చేయడం, అసలు విషయం బహిర్గతం కాకుండా కొత్త విషయం బహిర్గతం చేస్తూ దాడులు చేయడం, దాడులకు పురిగొలిపే అరాచకాలు చేయడం అందుకోసం వీధి రౌడీలచే విధి విధానాలు అమలు చేయడం చాపకింద నీరులా కొనసాగుతోంది. బెల్ట్ ప్రజల వెతికేతను మూటగట్టుకున్న తెరాస అలియాస్ బారాసతో లబ్ధి పొందిన వారే కొందరు బృందాలుగా ఏర్పడి హస్తంతో కొందరు గులాబీతో కొందరు ఉండటం లోపాయకారి ఒప్పందంగా ఆస్తుల లక్ష్యంగా రహస్య మిత్రమండలిగా కొనసాగుతు అగ్రభాగాన కోల్ బెల్ట్ ఫ్యూడలిజం నిలుస్తోంది. వ్యక్తిగత గుర్తింపు కోసం సాహిత్యం పేరుతో సమరం, పాలకుల అండ అవినీతి అధికారుల తీరే ప్రజలకు పరాకాష్ట పై **మరో ప్రత్యేక కథనం ఇన్వెస్టిగేషన్ బ్యూరో అనిల్ భగత్....**

## 2.4ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

చేశారు. ఈ ఏడు నెలలు ఏం చేశామో దక్షిణాది రాష్ట్రాలతో కంపేర్ చేసి చెపుతామన్నారు. 'టీడీపీ పాలనలో 13.5 శాతం గ్రోత్ ఉంది.. ఇకపై ఈ గ్రోత్ రేట్ 15 శాతం పెంచాలని చూస్తున్నాం. 2047 నాటికి ఈ వృద్ధి సాధిస్తే 58 లక్షల14 వేలు 916 కోట్ల తలసరి ఆధాయం సాధిస్తాం. ఏపీ నుంచి అమెరికా వెళ్లిన వారు అక్కడి వారి కన్నా ఎక్కువ సంపాదిస్తున్నారు. ఆ ఎన్విరాన్మెంట్ ఇక్కడ కూడా కల్పిస్తే మన ఆదాయం కూడా భారీగా పెరుగుతుంది. వృద్ధిరేటును డబుల్ చేస్తే నాలుగున్నర రెట్లు ఆదాయం పెరిగిపోతుంది. గత ఏడాది కంటే ఈ ఏడు 4.03 శాతం వృద్ధి రేటు పెరిగింది. 1 శాతం ఆదాయం పెరిగితే ఏటికేడు ఆధాయంలో పెరుగుదల వస్తుంది. ఈ ఏడాది గ్రోత్ రేటు 12. 94శాతం పెరిగింది. రాష్ట్ర సొంత ఆదాయం, అటు ఎఫ్ఆర్‌బీఎం కూడా ఇలా వెళితే భారిగా పెరుగుతుంది. ఈ వృద్ధి రేటు సాధించకపోతే అప్పు చేయాలి అప్పుడు డెట్ ట్రాప్‌లోకి వెళ్లిపోతాం. ఆదాయం పెరిగితేనే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. గత ఏడాది వృద్ధి రేటు 8.20ఉంటే ఇప్పుడు 12.94 శాతంకు చేరింది. ఆల్ ఇండియా గ్రోత్ కంటే 3.24 శాతం అధనంగా గ్రో అయ్యాయి. 2019-24 కాలంలో పర్ క్యాపిటా ఇన్ కం కూడా పడిపోయింది. టీడీపీ అధికారంలో ఉన్న ప్రతిసారి వ్యవసాయం రైతుకు అండగా ఉన్నాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. 'ఆంధ్రప్రదేశ్‌కు పోలవరం జీవనాడి. గత ప్రభుత్వ హయాంలో పోలవరాన్ని గోదావరిలో కలిపారు.సంపద సృష్టిస్తాం.. ప్రజల ఆదాయం పెంచుతాం. అభివృద్ధి వల్ల సంపద వచ్చి ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. ఆదాయం పెరిగితే పథకాల ద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చు. మౌలిక సౌకర్యాల కల్పనలో సంస్కరణలు తీసుకువచ్చా. పవర్ సెక్టార్‌లో సంస్కరణల ద్వారా రాష్ట్రానికి వెలుగులు తెచ్చాం ఓపెన్ స్కై పాలసీ ద్వారా దుబాయ్-హైదరాబాద్ విమాన సర్వీసు ప్రవేశపెట్టాం. హైదరాబాద్‌లో తొలి గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి శ్రీకారం చుట్టాం. 163 కి.మీ మేర ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టాం. అందుకే తెలంగాణకు హైదరాబాద్ నుంచే ఎక్కువ ఆదాయం వస్తోంది. స్వర్ణాంధ్రప్రదేశ్, విజన్ 2047 లక్ష్యంగా పని చేస్తున్నాం. ఇంటిని జియో ట్యాగ్ చేసి కుటుంబ సభ్యులను అనుసంధానం చేస్తున్నాం. నేషనల్ పేమెంట్ గేట్‌వే ద్వారా ఎన్‌పీ ఖాతాలు తీసుకుంటున్నాం. విపత్తు సమయాల్లో పరిహారం అందించేందుకు బాధితుల ఇళ్లు, బ్యాంకు ఖాతాల విషయంలో ఇబ్బందులు తలెత్తాయి. ఇంటికి జియో ట్యాగ్, ఎన్‌పీ ఖాతాతో ఇబ్బందులు అధిగమించవచ్చన్నారు. హెల్తీ, హెల్తీ, హ్యాపీ ఫ్యామిలీ ధ్యేయంతో ముందుకెళ్తున్నాం అని అన్నారు. 'ప్రతి వ్యక్తి, కుటుంబం, సమాజం ఆనందంగా ఉండాలి. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఫ్యామిలీ ధ్యేయంతో ముందుకెళ్తున్నాం. గతంలో నేను చెప్పింది.. ఇప్పుడు జరిగేది ప్రజలకు వివరించాం. ప్రజలను భాగస్వాములను చేసుకుని ముందుకెళ్తున్నాం. విజన్ డాక్యుమెంట్‌కు దేశంలో తొలిసారి 16లక్షల వ్యూస్ ఇచ్చారు. వికసిత్ భారత్‌కు కూడా ఈ స్థాయిలో స్పందన రాలేదు. ఆన్‌లైన్‌లో వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాం. పది సూత్రాలతో మళ్లీ విజన్ రూపొందించాం. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడం లక్ష్యం. 2047 నాటికి 42 వేల డాలర్ల తలసరి ఆదాయం లక్ష్యం అని అన్నారు.

## నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి

మొదటిపేజీ తరువాయి..

2.30 గంటల ప్రాంతంలో జరిగింది. సైఫ్ నుండి తప్పించుకునేందుకు ఆ ఆగంతకుడు సైఫ్‌పై ఆరుసార్లు కత్తితో పొడిచి అక్కడి నుంచి పారిపోయాడు. ఈ దాడిలో సైఫ్ తీవ్రంగా గాయపడ్డారు. అతడి కేకలు విన్న కుటుంబ సభ్యులు వెంటనే అప్రమత్తమై హుటాహుటినా అతడిని ఆసుపత్రికి తరలించారు. ఘటనపై బాంద్రా పోలీసులకు తెల్లవారుజామున 3 గంటలకు ఫిర్యాదు చేశారు. సైఫ్ అలీఖాన్‌ను బాంద్రా ఇంటి వద్ద గుర్తుతెలియని వ్యక్తులు కత్తితో పొడిచారని, తెల్ల వారుజామున 3.30 గంటలకు ఆయనను ఆసుపత్రికి తీసుకువచ్చారని లీలావతి హాస్పిటల్ సిఓఓ డాక్టర్ నీరాజ్ తెలిపారు. సైఫ్ అలీఖాన్ ఆరు కత్తిపోట్లతో తీవ్రంగా గాయపడ్డారని..వాటిలో ఒకటి వెన్నెముకకు ప్రమాదకరంగా ఉందని తెలిపారు. న్యూరోసర్జన్ డాక్టర్ నితిన్ డాంగే, కాస్మెటిక్ సర్జన్ డాక్టర్ లీనా జైన్, అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ నిషా గాంధీ నేతృత్వంలోని వైద్యుల బృందం సైఫ్ అలీ ఖాన్‌కు 2.5 గంటల పాటు న్యూరో సర్జరీ చేసింది. సైఫ్ ప్రస్తుతం ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని ఆసుపత్రి సిబ్బంది ధృవీకరించింది. నటుడు ప్రస్తుతం కోలుకుంటున్నారని, వైద్యులు అతని పురోగతిని పర్యవేక్షిస్తున్నారని సైఫ్ అలీ ఖాన్ బృందం ప్రకటన చేసింది. బాంద్రా పోలీస్ స్టేషన్‌లో ఆగంతకుడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సైఫ్ అలీఖాన్ ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తి ప్రవేశించాడని, దాడి జరిగిన సమయంలో కొందరు నటుడి కుటుంబ సభ్యులు కూడా ఇంట్లో ఉన్నారని పోలీసు అధికారి తెలిపారు. సైఫ్ అలీఖాన్ ఇంట్లో పనిచేస్తున్న ముగ్గురు అటెండర్లను పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ముంబై క్రైమ్ బ్రాంచ్‌కు కేసు దర్యాప్తు బాధ్యతలు అప్పగించారు. నిందితుడి కోసం క్రైమ్ బ్రాంచ్ 7 బృందాలను ఏర్పాటు చేసింది. క్లూల కోసం ఓ బృందం సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తోంది. ముంబైలోని వివిధ ప్రాంతాలకు మూడు బృందాలు బయలుదేరాయి.

## ఇస్రో.. విశ్వవిన్యాసం

మొదటిపేజీ తరువాయి..

పక్షంలో.. వేర్వేరు పేలోడ్లతో వెళ్లిన ఉపగ్రహాలను, స్పేస్‌క్రాఫ్ట్‌లను నింగిలో డాకింగ్ చేస్తారు. 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా భావిస్తున్నది. 2040లోగా మనుషుల్ని చంద్రుడిపై పంపే యోచనలో కూడా ఉన్నది. అయితే ఆ లక్ష్యాలు నిజం కావాలంటే, వాటికి అనువైన వాస్తవ పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు ఇస్రో ప్రయోగాలు చేపడుతున్నది. కీలకమైన టెక్నాలజీపై దృష్టి పెట్టింది. హెవీ రాకెట్ల ద్వారా మోసుకెళ్లే పేలోడ్లను .. అనుసంధానం చేయాలంటే డాకింగ్ ప్రక్రియ కీలకమైంది. అయితే ఆ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఇస్రో ఈ ప్రయోగం చేపట్టినట్లు తెలుస్తోంది. చంద్రయాన్4 ప్రాజెక్టులో భాగంగా చంద్రుడి మీద నుంచి శ్యాంపిళ్లను తెచ్చేందుకు ఇస్రో ప్లాన్ చేసింది. అయితే దానికి కూడా డాకింగ్ సామర్థ్యం అవసరం ఉంటుంది. శాటిలైట్లు అనుసంధానం అయిన తర్వాత ఒక్కటి అవుతాయి. వాటి మధ్య ఎలక్ట్రికల్ పవర్ షేర్ అవుతుంది. ఆ తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలు రెండు శాటిలైట్లకు కమాండ్లు పంపిస్తారు. ఒకవేళ కమాండ్లు సక్సెస్ అయితే, ఆ తర్వాత స్పేస్‌క్రాఫ్ట్ అన్‌డాక్ అవుతుంది. రెండేళ్ల పాటు అంతరిక్ష పరిశోధనలు జరుగుతాయి. సాధారణంగా అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు రెగ్యులర్‌గా డాకింగ్ ఉంటుంది. ఆస్ట్రోనాట్లు వచ్చి వెళ్తున్న ప్రతిసారి.. స్పేస్ స్టేషన్‌తో స్పేస్‌క్రాఫ్ట్ అనుసంధానం జరుగుతూనే ఉంటుంది. డాకింగ్ టెక్నాలజీలో భారత్ తన సామర్థ్యాన్ని పెంచుకుంటే, భవిష్యత్తు ప్రయోగాలు మరింత సులువు కానున్నాయి. 1966లో అమెరికా తొలిసారి జెమిని8 స్పేస్‌క్రాఫ్ట్‌ను.. ఎజెనా స్పేస్‌క్రాఫ్ట్‌తో డాకింగ్ చేసింది.



## అన్నింటికీ ఆన్సర్!

మొదటిపేజీ తరువాయి..

న్యాయ వ్యవస్థను గౌరవిస్తా. విచారణకు పూర్తిగా సహకరిస్తానని అన్నారు. నాకు ఒక విషయంలో ఇబ్బందిగా ఉంది. ఇవాళ ఉదయం పేపర్‌లో చూశా. ఫార్ములా ఈ-రేస్ కేసు విచారణకు రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లు ఖర్చువుతుందని తెలిసింది. అందుకే సీఎం రేవంత్‌రెడ్డికి ఒక మాట చెబుతున్నా. మీపై ఏసీబీ, ఈడీ కేసులున్నాయని.. నాపైనా పెట్టించారు. మీరు దొరికిపోయారు.. నేను నిజాయతీ గల వ్యక్తిని. కేసులన్నింటినీ ఎదుర్కొంటా. విచారణ పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయొద్దు. ఈ డబ్బుతో ఇంకొక 500 మంది రైతులకు రుణమాఫీ చేయొచ్చు. న్యాయమూర్తి, మీడియా ముందు లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం.. సీఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారా? రాష్ట్ర ప్రజలందరూ చూస్తుండగానే విచారణ జరగాలి. ఇలా చేస్తే నిజాలు బయటకు వస్తాయి. ప్రజాధనం కూడా వృథా కాదు. కక్ష సాధింపు విచారణ మంచిది కాదు. త్వరలోనే వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయి. మళ్లీ విచారణకు రావాలని ఈడీ అధికారులు చెప్పలేదు. పిలిస్తే తప్పకుండా హాజరవుతా' అని కేటీఆర్ తెలిపారు.

## ఢిల్లీ పర్యటనలో బిజీగా సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి..

రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. ఇకపోతే పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్ బృందం విదేశాల్లో పర్యటించనుంది. ముందుగా సింగపూర్‌కి వెళ్తారు. మూడు రోజుల పాటు అక్కడ పర్యటిస్తారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన సింగపూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను సందర్శిస్తారు. నైపుణ్య అభివృద్ధికి సంబంధించిన కోర్సులు, విధానాలపై అధ్యయనం చేస్తారు.తెలంగాణలో నూతనంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కోసం సింగపూర్ ఐటీఈతో ఒప్పందం చేసుకోనున్నారు. అలాగే సింగపూర్ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌ను పరిశీలిస్తారు. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్‌కి ఆ రివర్ ఫ్రంట్ అభివృద్ధి మోడల్‌ను అనుసరించేందుకు ప్రణాళికలు రూపొందించనున్నారు.

## వేటు వేయండి!

మొదటిపేజీ తరువాయి..

ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా రిట్ పిటిషన్ దాఖలు చేసింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేసింది. ఇదిలావుంటే బిఆర్ఎస్ నేత హరీష్ రావు హుటాహుటిన ఢిల్లీకి వెళ్లారు. ఈ పిటిషన్ దాఖలు చేయడమే గాకుండా కెటిఆర్ విసయంలో లీగల్‌గా చర్చించేందుకే అని తెలుస్తోంది.

## నాకు సొంతంగా ఇల్లు, కారు లేదు

మొదటిపేజీ తరువాయి..

పేర్కొన్నారు. ప్రస్తుతం తన చేతిలో రూ.40,000 నగదు, తన భార్య సునీత కేజ్రీవాల్ చేతిలో రూ.32,000 నగదు ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా తన భార్య సునీత మొత్తం ఆస్తుల విలువ రూ.2.5 కోట్లుగా పేర్కొన్నారు. అందులో రూ.25 లక్షల విలువైన 320 గ్రాముల బంగారంతోపాటు రూ.92 వేల విలువైన కేజీ వెంటి ఉన్నట్లు వెల్లడించారు. ఇక సునీతకు గురుగ్రామ్‌లో ఇల్లు, ఒక మారుతి సుజుకి బెలెనో (2017 మోడల్) కారు ఉన్నట్లు తెలిపారు. దంపతులిద్దరి ఆస్తుల విలవ రూ.4.23 కోట్లుగా ప్రకటించారు.

## కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

మొదటిపేజీ తరువాయి..



సంఘం ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన నేపథ్యంలో త్వరలోనే కమిషన్ చైర్మన్‌తో పాటు ఇద్దరు సభ్యులను నియమించనున్నది. ఉద్యోగులు, పెన్షనర్లు, ట్రేడ్ యూనియన్లు కేంద్ర ప్రభుత్వం 8వ వేతన సంఘం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వచ్చే నెలలో కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర కేబినెట్ సమావేశమైన పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త



తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శుక్రవారం

17-1-2025



## మనుమసిద్ధి కవనవేదిక ఆధ్వర్యంలో కవితలపోటీ

### సంక్రాంతి పర్వదిన సందర్బంగా వాకిట్లో చుక్కలు శీర్షికన నిర్వహణ

చెన్నూరి అన్వేషి బ్యూరో ఛీఫ్ నీలగిరివార్త




మనుమసిద్ధి కవనవేదిక నిర్వహణలో సంక్రాంతి పర్వదిన సందర్భంగా వాకిట్లో చుక్కలు శీర్షికన నిర్వహించిన కవితలపోటీలో వందమంది కవులు పాల్గొన్నారు.విజేతలకు కవనవేదిక నిర్వహిం చిన నిర్వాహకులు కవులను సత్కరించి అభినందించారు.సాహితీప్రియులైన మనుమసిద్ధి కవన వేదిక నిర్వాహకులయిన దుప్పటి రమేశ్ బాబు,నల్లు రమేశ్,జగన్నాథం రామమోహన్ గారల సాహితీ కృషి హర్షణీయమని కవితల పోటీలో పాల్గొన్న కవులు సాహితీ మిత్రులు ఆభినందించారు.

## చిన్న దోర్నాల, జమ్మి దోర్నాల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం






పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 16.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, చిన్న దోర్నాల, జమ్మి దోర్నాల గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ గ్రామాలలో రైతులు సాగు చేసిన మినుము, జొన్న పంటలను పరిశీలించామన్నారు. మినుము పంట లో బూడిద తెగులు నివారణకు వెటబుల్ సల్ఫర్3 గ్రాములు లీటర్ నీటిని కలిపి పిచి కారి చేయాలని రైతులకు చెప్పడం జరిగిందన్నారు. ఫ్లూటండిఆమిదే 20% 300 గమ్స్ ఏ500 లీటర్ల నీటిలో కలిపి పిచి కారి చేయాలని రైతులకు తెలియజేశారు. వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న ఈ పంట నమోదు పథకం. సున్న వడ్డీ పంట. పీఎంకిసాన్ అప్స్ ఆప్ మొదలగు పథకాల గురించి రైతులకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి, ఏ. చైతన్యకుమార్, గ్రామ సచివాలయ సహాయకులు ఎం. రాజేంద్రప్రసాద్,ఏపీసీనఫ్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దుల పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి





ఎమ్మిగనూరు నీలిగిరి వార్త (16 జనవరి)

ఎమ్మిగనూరు శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా మూడు రోజుల పాటు జరిగే రాష్ట్రస్థాయి ఒంగోలు ఎద్దుల బల ప్రదర్శన పోటీలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గురువారం అట్టహాసంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జాతర సందర్భంగా రైతులు సంబరాలు జరుపుకోవాలని ఈపోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇతర ప్రాంతాల నుంచి పోటీలకు పెద్దఎత్తున ఎడ్లజతలు రావటం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మిగనూరు జాతర అంటే అంతరాష్ట్ర క్రీడాకారులే కాక రైతులకు ఎంతో ఆనందాన్ని నింపుతూ జాతర ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ సభ్యులు, రైతు సంఘం సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌లో అయిన ముక్కుల వైయస్సార్ టీం 6 ఓవర్ లో 45 స్కోర్‌తో ఘన విజయం



పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 16.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరుగుతున్న వైయస్సార్ క్రికెట్ టోర్నమెంట్ లో గురువారం జరిగిన రెండవ రౌండ్, నాలుగో బ్యాచ్ లో పెద్దారవీడు మండలం, తోకపల్లె టీం మొదటి బ్యాటింగ్ చేసి 45 పరుగులు చేయగా, పెద్ద దోర్నాల మండలం అయిన ముక్కుల గ్రామం వైయస్సార్ టీం అద్భుతమైన బ్యాటింగ్ ద్వారా6 ఓవర్లలో 45 స్కోరును సాధించి ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి.చంద్రశేఖర్ కు, పెద్ద దోర్నాల మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు గంట. వెంకట రమణారెడ్డి లకు అయిన ముక్కుల వైయస్సార్ టీం, కృతజ్ఞతలు తెలిపారు.

## రూ.200 నోట్ల రద్దు..? ఆర్బీఐ సంచల నిర్ణయం..?

కూకట్ పల్లి జనవరి 16 నీలగిరి వార్త

ఆర్.బి.ఐ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది.రూ. 2000 నోటును క్యాన్సిల్ చేసినట్లుగానే 200రూపాయల నోటును కూడా వెనక్కు తీసుకునేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చర్యలు తీసుకోబోతుందా? సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఇలాంటి వార్తల గురించి ఆర్బీఐ ప్రజలకు క్లారిటీ ఇచ్చింది. పెద్ద నోట్ల వల్లే దేశంలో అవినీతి పెరుగుతుందని ఆర్బీఐ భావిస్తోంది. చరిత్రలో జరిగిన ఘటనలు చూస్తుంటే ఇదే నిజమే అనిపిస్తుంది. ఒక్కప్పుడు రూ. 10వేల నోటు కూడా ఉండేదట. కాలక్రమేణ అవినీతి పెరిగిపోవడంతో దాన్ని రద్దు చేసిందట. అయితే ఈ మధ్య కాలంలో కేంద్ర ప్రభుత్వం, ఆర్బీఐలు అవినీతి పెరుగుతుందని భావించి దశల వారీగా పెద్ద నోట్లను రద్దు చేసేందుకు ప్రయత్నించాయి. ఇందులో భాగంగానే 2,000, 1,000, 500 నోట్ల రద్దు జరిగింది. 2016 నవంబర్ లో రూ. 500, రూ. 1000 నోట్లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. వాటి స్థానంలో 2000వేల నోటును తీసుకువచ్చింది. అయితే రూ. 2వేల నోట్లను వెనక్కు తీసుకుంటున్నట్లు ఆర్బీఐ 2023 మే 19వ తేదీన మొదటిసారిగా ప్రకటించింది. బ్యాంకులు, పోస్టాఫీసుల్లో వీటిని మార్చుకోవచ్చని



ఆర్బీఐ సూచించింది. ఆర్బీఐ ప్రకటనతో జనం తమ దగ్గరున్న రూ. 2వేల నోటును మార్పిడి చేసుకున్నారు. ఇప్పటి వరకు రూ. 2వేల నోట్లు దాదాపు 99శాతం వెనక్కి వచ్చాయి. ఈ విధంగా పెద్ద నోట్ల ఉపసంహరణకు ప్రధాన కారణం నకిలీ కరెన్సీ. ప్రస్తుతం మార్కెట్లో పెద్ద నోట్లుగా ఉన్న 500 నోట్లకు నకిలీలు హల్ చల్ చేస్తున్నాయి. అందుకే ఆర్బీఐ ప్రజలను అప్రమత్తం చేయడానికి ఫేక్ కరెన్సీ ని గుర్తించే సూచనలు చేస్తోంది. ఇప్పటికే 2,000నోట్లు, 500 నోట్ల గురించి సూచనలు చేసిన ఆర్బీఐ ఈమధ్యే 200రూపాయల నోట్ల గురించి సూచనలు చేసింది. ఎందుకంటే 200 రూపాయల నోట్లకు కూడా నకిలీ నోట్లు మార్కెట్లోకి వచ్చేశాయని వార్తలు వైరల్ అవుతున్నాయి. వీటిని నిజం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో 200 రూపాయల నోట్లకు కలర్ జిరాక్సులు తీయించి చలామణి చేస్తున్న ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 2000నోటు ఉపసంహరణ తర్వాత నకిలీ 200, 500 నోట్లు పెరిగాయని ఆర్బీఐ ప్రకటించింది. జాగ్రత్తగా ఉండాలని ప్రజలను హెచ్చరించింది. ఫేక్ కరెన్సీ ఎలా గుర్తించాలో తెలియజేస్తూ పలు ప్రకటనలు కూడా జారీ చేసింది. ఈమధ్యే నకిలీ 200 నోట్లు కూడా మార్కెట్లోకి రావడంతో వీటిని రద్దు చేసేందుకు ఆర్బీఐ చర్యలు తీసుకుంటున్న సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో అసలు 200 నోటుకు ఉండే లక్షణాలను ఆర్బీఐ తెలియజేసింది. 200నోటుపై గాంధీ బొమ్మ , ఆర్బీఐ భారత్, ఇండియా, 200, అశోక స్తంభం గుర్తులు తప్పకుండా ఉండాలని వీటిలో ఏది లేకున్నా అది ఫేక్ కరెన్సీ అని తెలిపింది. ఈ నేపథ్యంలో 200 నోట్లు వెనక్కు తీసుకునే ఆలోచన ఏమీ లేదని కూడా తెలిపింది.

## కార్మిక భవన పునర్నిర్మాణం కోసం అఖిలపక్షం

### సీఎం రేవంత్ రెడ్డి పోస్టు కార్డులు కార్యక్రమాం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గురువారం కాశీబుగ్గలో ఆజాం జాహి మిల్ కార్మిక భావన స్థల పరిరక్షణ అఖిలపక్ష కమిటీ సమావేశం ఐ.ఎఫ్.టి.యు. జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి ప్రముఖ రచయిత ప్రొఫెసర్ రామా చంద్రమౌళి విచ్చేశారు సీఎంకు వ్రాసిన పోస్ట్ కార్డుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంబేద్కర్ విగ్రహం దగ్గర సీఎం రేవంత్ రెడ్డి కి రాసిన పోస్ట్ కార్డులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మిల్ కార్మిక భవనాన్ని కూల్చివేయడాన్ని ఖండిస్తూ ఆ స్థలంలో నూతన భవనాన్ని నిర్మించాలని ఈ సందర్భంగా మాట్లాడారు. మాజీ మేయర్ టి. రాజేశ్వరరావు మాట్లాడుతూ ఈ కార్మిక భవనాన్ని సీఎం రేవంత్ రెడ్డి 10 కోట్లు కేటాయించి నూతన భవనాన్ని నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమములో మా నాన్న కార్మికుడు కన్వీనర్ ఆకెన వెంకటేశ్వర్లు, చెరువుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు పెరుమాళ్ళ లక్ష్మణ్, బిజెపి నగర నాయకులు సముద్రాల పరమేశ్వర్, కార్మిక కుటుంబ సభ్యులు గంజి సాంబయ్య, గుత్తికొండ రవి, నగేష్, చిమ్మని గోపి, అజయ్, బొప్పరాతి రమేష్, రామా భాస్కర్ పాల్గొన్నారు.




## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం లింగం పేట్ మండల కేంద్రంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలపై సమావేశం నిర్వహించారు. తొలుత మెగా రక్త దాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి రోడ్డు భద్రతా మాసోత్సవాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు భడతలపై సమాజంలో ప్రతీ ఒక్కరికీ అవగాహన కలిగి ఉండేలా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వాహనాలు నడిపే ముందు సాధారణ రూల్స్ తెలిసి ఉండాలని, తప్పుడు త్రోవలో వాహనాలను నడుపకూడదని, అలా నడిపే సమయంలో ప్రమాదాలు జరగవచ్చని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో సెల్ ఫోన్ మాట్లాడడం చేయకూడదని, వాహనాలు అతివేగంగా నడిపించకూడదని, హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని, మత్తు పానీయాలు సేవించి వాహనాలు నడుపరాదని తెలిపారు. ఆపద్రతాభవంతో వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగి, కొన్ని సమయాల్లో ప్రాణాపాయం కలుగుతుందని తెలిపారు.



లింగం పేట్ లో ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు. మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చి దిద్దలనీ తెలిపారు. సామాజిక సేవలో భాగంగా దాతలు 200 హెల్మెట్ లు పంపిణీ చేయడం జరుగుతున్నదని, వాటిని తప్పని సరిగా ధరించి వాహనాలు నడుపాలని తెలిపారు. పోలీసు వారి సహకారంతో రక్త దాన శిబిరాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. అదనపు ఎస్పీ నరసింహారెడ్డి మాట్లాడుతూ, హెల్మెట్ ధరించి వాహనాలు నడిపే విధంగా అలవాటు చేసుకోవాలని తెలిపారు. అతి వేగం, రాష్ గా వెళ్ళడం వలన ప్రమాదాలు సంభవిస్తాయని తెలిపారు. జిల్లా రవాణా శాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సగటున దేశంలో 1.70 లక్షల మంది,



రాష్ట్రంలో 6000మంది, కామారెడ్డి జిల్లాలో 270 మంది ప్రమాదాల వలన మరణిస్తున్నారని తెలిపారు. అతివేగం ప్రమాదాలకు కారణమని అన్నారు. ప్రతీ వాహన చోదకులు హెల్మెట్ ధరించాలని, షీట్ బెల్ట్ ధరించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికేట్, హెల్మెట్ లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రాజన్న, అడ్వకేట్ మొయిన్ అహ్మద్ ఖాద్రి, డిఎస్పీ, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహధారుడ్య పరీక్షలు

### కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 229 మంది అభ్యర్డులు ఎంపిక



కర్నూల్ నీలిగిరి వార్త (16 జనవరి)

పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లాకు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు %ూూూా% రెండవ బెటాలియన్ లో 7వ రోజు దేహదా రుడ్య పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ దేహాదారుడ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపియస్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ రోజు 600 మంది అభ్యర్డులను పిలిచారు. 320 మంది అభ్యర్డులు బయోమెట్రిక్ కు హాజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, ఛాతీ వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు. అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు.1600 మీటర్ల పరుగు పరీక్షలో 251 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.100 మీటర్ల పరుగు పరీక్షలో 154 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.లాంగ్ జంప్ లో 225 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.కానిస్టేబుల్ మెయిన్స్ (ఫైనల్) పరీక్షకు 7 వ రోజు 229 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.ఏదైనా సమస్యల పై , ఇతర కారణాలతో అప్పీలు చేసుకున్న అభ్యర్థులు జనవరి 28 వ తేదీన హాజరు కాగలరని జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపియస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాటు హోంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డిఎస్పీలు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, డిపిఓ కార్యాలయ సిబ్బంది.



## కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి





ఎమ్మిగనూరు నీలిగిరి వార్త (16 జనవరి)

ఎమ్మిగనూరు శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర పురస్కరించుకొని నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి, క్రీడాకారులను పరిచయం చేసుకొని, కబడ్డీ ఆడుతూ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ ఆర్గనైజర్లు టీడీపీ నాయకులు, పార్టీ కౌన్సిలర్లు, ఇన్ ఛార్జ్ లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాగుకు యోగ్యంగా లేని భూములను పరిశీలించాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

సాగుకు యోగ్యంగా లేని భూములను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం తాడ్వాయి మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 107 లోని భూములను అధికారులతో కలిసి పరిశీలించారు. సాగుకు యోగ్యంగా లేని భూముల వివరాలకై క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి వివరాలు సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించిన మేరకు అధికారులు క్షేత్ర స్థాయిలోని భూములను పరిశీలించడం జరుగుతున్నదని తెలిపారు. గత రికార్డుల ఆధారంగా వ్యవసాయానికి అనువుగా లేని భూముల వివరాలు ఈ నెల 20 లోగా పరిశీలన బృందాలు పరిశీలిస్తారని తెలిపారు. ఆయా క్షేత్ర స్థాయిలో పరిశీలన బృందాల పనితీరును మండల స్థాయిలో తహసీల్దార్లు, డివిజన్ స్థాయిలో ఆర్డీఓ లు పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ రంగనాథ్ రావు, తహసీల్దార్ రహీముద్దీన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా న్యాయ సలహాదారుని ఎన్నిక

**జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం న్యాయ సలహాదారుగా జెట్టి శేఖర్ నియామకం**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్

జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాలతో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మేకల పరుశురాం ఆధ్వర్యంలో జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం న్యాయ సలహాదారుగా జెట్టి శేఖర్ నియమిస్తూ నియామక పత్రం అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మేకల పరుశురాం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య గత 30 సంవత్సరాల నుండి చేపట్టిన సుదీర్ఘ పోరాటం బీసీ లో 134 కులాలను ఏకం చేసి విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో వాటా సాధించటానికి ఎంతో కృషి ఉందన్నారు. ఈ ఉద్యమం గ్రామ స్థాయిలో ఇంటింటికి తీసుకువెళ్లి పూర్తిస్థాయిలో మేమెంతో మాకంత అనే నినాదంతో మన వాటా మనం సాధించుకునేంతవరకు ఉద్యమించాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భైరవని గోపి గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్ కార్యదర్శులు ఎడ్ల నరేందర్ సిలివేణి మల్లేశం జిల్లా మహిళా అధ్యక్షురాలు కొమురవ్వ వేములవాడ అర్బన్ మండల అధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు కాసర్ల అరుణ్ ఉపాధ్యక్షులు కిరణ్ గౌడ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం నరేష్ వేములవాడ అర్బన్ మండల అధ్యక్షురాలు మ్యానా సుమ ప్రధాన కార్యదర్శి చొక్కల నిరంజనీ మండల ఉపాధ్యక్షులు సుర రాము కార్యదర్శులు సామల రమేష్ చిగుర్ల పర్శరాములు తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# దేవాలయాలలో దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగల అరెస్ట్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ఉమ్మడి జిల్లాలో పలు దొంగతనాలకు పాల్పడిన ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి తెలిపారు. గురువారం పట్టణ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 10న కామారెడ్డిలోని అశోక్ నగర్ కాలనీలో గల ఐదు ఆలయాల్లో జరిగిన దొంగతనంపై ఆలయ ఛైర్మన్ ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు. గురువారం హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద ముగ్గురు అనుమానితుల్ని పట్టుకున్నారు. విచారణలో కామారెడ్డి పీఎస్ పరిధిలో 5, దేవునిపల్లి పరిధిలో 3, భిక్కనూరు, రామారెడ్డి, ఎడపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒక్కొక్కటి చొప్పున మొత్తం 11 దొంగతనాలు చేసినట్లు తేలింది. కేసులో కామారెడ్డికి చెందిన నిమ్మలవోయిన సురేష్, డిచ్ పల్లి మండలం నడిపల్లికి చెందిన రుద్రబోయిన గణేశ్, ఎడపల్లి మండలం తాడెం గ్రామానికి చెందిన గాజుల శ్రీధర్ లను అరెస్ట్ చేశారు. వీరి వద్ద నుంచి రూ.4లక్షల విలువ చేసే మూడు గ్రాముల బంగారం, మూడు బైకులు, రెండు మైక్ సెట్లు, ఒక ఆటో, ఒక మేక, 7 జతల వెండి కండ్లు, ట్రాక్టర్ బ్యాటరీ, సెల్ ఫోన్ రికవరీ చేశారు. నిందితులను రిమాండ్ కు తరలించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సై శ్రీరామ్, సిబ్బంది పాల్గొన్నారు.

# వేల గొంతులు లక్షల డప్పుల కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- 20న హన్మకొండలో వేల గొంతులు లక్ష డప్పుల సన్నాహక భారీ ప్రదర్శన
- ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరిని గుండెల్లో దాచుకుంటాం
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ





ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 16

20వ తేదీన హనుమకొండలో భారీ స్థాయిలో నిర్వహించబోతున్న వేల గొంతులు - లక్షల డప్పుల సన్నాహక మహా ప్రదర్శనకు ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి వేలాది డప్పులతో విజయవంతం చేయలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ పిలుపునిచ్చారు. ఈరోజు ఉదయం ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈర రమేష్ మాదిగ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన నిర్వహించగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గద్దల సుకుమార్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీలలో ఉమ్మడి రిజర్వేషన్ విధానం అమలు కావడం వల్ల ఒక్క మాల కులం మాత్రమే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని కానీ ఎస్సీ వర్గీకరణ అమలు జరిగితే ఎస్సీలలో 59 కులాలు అభివృద్ధి చెందుతారని అన్నారు అందరికీ న్యాయం జరగడాన్ని ఓర్చుకోలేని స్వార్థపరులైన మాలలు ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నారని అన్నారు ఎస్సీ వర్గీకరణకు కేవలం ఒక్క మాల కులంలోని స్వార్థపరులె వ్యతిరేకం తప్ప సమాజం మొత్తం అంగీకరిస్తుందని అన్నారు. ఇప్పటి వరకు ఎస్సీ వర్గీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో మాలలు ఒక్క శాస్త్రీయ కారణం చెప్పలేదని అన్నారు. కానీ ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలుపుతున్న బిసి, ఒసి, ఎస్టీ మైనార్టీ, మహిళా నేతలను అసభ్య పదజాలంతో దూషిస్తూ , పైశాచిక దాడులు చేయడం మాలల నీచపు మనస్తత్వనికి నిదర్శనమని అన్నారు. సమాజంలో అన్ని కులాలు అన్ని వర్గాల ప్రజలు ఎస్సీ వర్గీకరణను కోరుతున్నారని ,వారిని దుషించి మాలలు సమాజంలో ఒంటరిగా మిగిలిపోవద్దని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో బూతులు మాట్లాడి, అసభ్య పదజాలంతో దూషించి , అనాగరిక పద్ధతులు అవలంభించి ఎస్సీ వర్గీకరణను బలపరిచే శక్తులను అడ్డుకోలేరని అన్నారు. ఎస్సీ వర్గీకరణను బలపరుస్తున్న డా. పృథ్వీ రాజ్ యాదవ్,విమలక్క,తెలంగాణ విఠల్ ,ఇస్మాయిల్, దరువు అంజన్న, రేలారే గంగా, నల్లగొండ గద్దర్, మొదలగు నాయకులను మాదిగ జాతి గుండెల్లో పెట్టుకుంటుందని అన్నారు. వారి నిబద్ధత చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు కాకుండా జరుగుతున్న ఈ ఘోరమైన కుట్రలను ఎదుర్కోవడం కోసమే ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో వేల గొంతులు లక్షల డప్పుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. దాన్ని జయప్రదం చేయడం కోసమే ఈ నెల 20 న హనుమకొండలో వేలాది డప్పులతో సన్నాహక మహా ప్రదర్శన నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధినేత మంద కృష్ణ మాదిగ గౌరవ అతిథులుగా ఎస్టీ,బీసీ, ఓసి, మైనార్టీ,ఎస్సి కుల సంఘాల నేతలు పాల్గొంటారని తెలిపారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి గ్రామం నుండి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు ఈర రమేష్ మాదిగ మండల కార్యదర్శి ఎల్తూరి సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ హనుమకొండ మండల అధ్యక్షులు బొక్క రాజేష్ మాదిగ మండల ప్రధాన కార్యదర్శి సిలువేరు బిక్షపతి మాదిగ డప్పు కళాకారుల సంఘం జిల్లా నాయకులు ఆలువాల ఏళ్ళేశ్ మాదిగ ఎర్ర రాము మాదిగ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పోగుల రమేష్ మాదిగ వినయ్ కుమార్ మాదిగ మారేపెల్లి అనూరుద్ మాదిగ పోగుల చిరంజీవి మాదిగ సంద్ర పవన్ మాదిగ జూపాక ప్రశాంత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు..

# మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కి కృతజ్ఞతలు





ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 16

కొత్తకొండ దేవస్థానం చైర్మన్ కొమరవెల్లి చంద్రశేఖర్ గుప్త కొత్తకొండ దేవస్థానం డైరెక్టర్ పెండ్యాల తిరుపతిని కొత్తకొండ దేవస్థానములో శాలువతో సన్మానం చేసి సత్కరించిన జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగరపు వెంకటేష్ జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శనిగరపు స్వరూప హుస్నాబాద్ నియోజకవర్గము యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శనిగరపు సాహూ కొత్తకొండ దేవస్థానం దైవదర్శనం అనంతరం శనిగరపు వెంకటేష్ మాట్లాడుతూ కొత్తకొండ దేవస్థానం చైర్మన్ డైరెక్టర్లు పాలకవర్గానికి అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. ముఖ్యంగా హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర రవణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపినారు ఎల్కతుర్తి మం డలం గోపాల్ పురం గ్రామానికి చెందిన పెండ్యాల తిరుపతి సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త మండల కిషన్ సేల్ కాంగ్రెస్ అధ్యక్షున్ని కొత్తకొండ దేవస్థానం డైరె క్టర్‌గా నియమాకం చేయించినందుకు మండలానికి మొట్ట మొదటి నామినేటెడ్ అవకాశం కల్పించి ప్రాధా న్యత ఇచ్చి నందుకు కృతజ్ఞతలు తెలిపినారు కొత్త కొండ దేవస్థానం చైర్మన్ కొమరవెల్లి చంద్రశేఖర్ గుప్త డైరెక్టర్ పెండ్యాల తిరుపతి ముదిరాజ్ డైరెక్టర్ కొం గొండ సమ్మయ్య డైరెక్టర్ బత్తిని శ్రీనివాస్ డైరెక్టర్ బోయిన ఉమాపతిరావు స్టార్ ప్రబో దీక్ష శనిగరపు సాహూ శనిరపు స్వరూప శనిరపు వెంకటేష్ మారు పాక శ్రీకాంత్ ప్రశాంత్‌లను వీరభద్ర స్వామి కండువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూజారులు వినయ్ వీరభద్ర పూజారులుతదితరులు పాల్గొన్నారు.

# మోటారు వాహనాల తనిఖీ : అధికారి సిరిసిల్ల





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్లా జిల్లా మోటారు వాహన తనిఖీ అధికారి జి వంశీధర్ సహాయక మోటారు వాహన తనిఖీ అధికారి పృథ్వీరాజ్ వర్మ చందుర్తి మండలం లో ద్విచక్ర వాహన దారులకు మరియు ఆటో రిక్షా డ్రైవర్ లకు రోడ్డు భద్రతా ప్రయాణం పిల్లల పట్ల జాగ్రత్త గురించి ప్రయాణము లో జాగ్రత్తలు తెలిపారు అదేవిదంగా రోడ్డుపై ప్రయానిస్తున్న ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే కలుగు ఇబ్బందులు చట్టరిత్య తీసుకునే చర్యలకు గురించి తెలిపారు ప్రయాణికులను చేరవేసే ఆటోరిక్షా వారికీ తగు సూచనలు సలహాలు తెలిపారు రోడ్డుపైన వాహనం నడుపు సమయములో చాల జాగ్రత్తగా నిదానముగా రోడ్డుపైన వెళ్లే ఇతర వాహనాలకు ఇబ్బంది కలుగకుండా ప్రయానికులను ఇంటికి చేరావేయాలని తెలిపారు మద్యం సేవించి మొబైల్ మాట్లాడుతూ తోటి ప్రయానికులతో ముచ్చటిస్తూ డ్రైవర్ సీట్ ఇరు పక్కల ప్రయానీకులను కూర్చోపెట్టు కోవద్దని డ్రైవర్స్ యూనిఫార్మ్ ను ధరించవల్సిందిగా లేనియెడల ఫైన్ వేయడం జరుగుతుందని ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని తెలిపారు ఇందులో రవాణా శాఖ అధికారులు మోటారు వాహన తనిఖీ అధికారి జి. వంశీకృష్ణ సహాయక మోటారు వాహన తనిఖీ అధికారి పృథ్వీరాజ్ వర్మ కానిస్టేబుల్ ప్రశాంత్ మండల ప్రజలు పాల్గొన్నారు వాహన తనిఖీలో భాగంగా ఒక వాహానానికి సంబంధిత పత్రాలు లేనందున పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయ ఆకస్మిక తనిఖీ

**రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ సంచాలకులు. డా.రవీందర్ నాయక్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ సంచాలకులు. డా.రవీందర్ నాయక్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల వారిగా ప్రగతి గురించి ప్రోగ్రాం అధికారులతో సమీక్ష నిర్వహించారు.. జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్ మెం ట్ యాక్టు అమలు గురించి ప్రయివేట్ ఆస్పత్రుల రిజిస్ట్రేషన్ గురించి సమీక్షించారు.. ప్రతిఒక్క ఆసుపత్రి తప్పకుండా డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ అథారిటీ క్రింద రిజిస్ట్రేషన్ చేయాలి అని తెలిపారు. ఇట్టి విషయంలో జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని సూచించారు. జిల్లాలో పి.హెచ్.సి. లలో అదనపు గదుల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపాలి అని మరియు హెచ్.ఆర్.. సిబ్బంది కొరత గురించి జిల్లాకు కావలసిన అవసరాల గురించి ప్రతి పాదనలు తయారు చేసి పంపాలని జిల్లా వైద్య మరి యు ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. స్కానింగ్ సెంటర్‌ల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి విస్తృత తనిఖీలు చేపట్టాలని ప్రయివేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ పట్ల ప్రత్యేక సెల్ ద్వారా కార్యకలాపాలు నిర్వహించాలని సూచించారు... ఎన్. సి.డి.ప్రోగ్రాం లో బ్లడ్ షుగర్ పరీక్షల గురించి ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ పరీక్షలు పెరిగేలా చూడాలని సూచించారు..ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు,డి.ఎం.హెచ్.ఓ.డా.చంద్రశేఖర్, డా.శిరీష, డా.అనురాధ, డా.విద్య,డా.ప్రభుదయ కిరణ్,మాస్ మీడియా అధికారి వేణుగోపాల్,, హెచ్.ఈ.ఓ.చలపతి, తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రాంతీయ రవాణా అథారిటీ మెంబర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ప్రాంతీయ రవాణా అథారిటీ నెంబర్ గా ప్రభుత్వం ద్వారా నియమింపబడిన ఎజాజ్ ఖాన్ గురువారం నాడు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలిసి ప్రభుత్వ ఉత్తర్వులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి కే. శ్రీనివాస్ రెడ్డి తో పాటు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయవాది పరిషత్ క్యాలెండర్ ఆవిష్కరణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

జిల్లా కోర్టు లో కామారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. హెచ్. వి. ఆర్. ఆర్. వర ప్రసాద్ చేతుల మీదుగా న్యాయవాది పరిషత్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి క్యాలెండర్ ను ఆవిష్కరించి తన చేతుల మీదుగా న్యాయవాదులకు అందించారు. ఈ కార్యక్రమం లో న్యాయవాది పరిషత్ జిల్లా అధ్యక్షులు బి. దామోదర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సంతోష్ శర్మ, ఉపాధ్యక్షుడు సందీప్ రెడ్డి, కార్యదర్శులు భార్గవ్ చంద్ర భూపాల్, యాదగిరి, కోశాధికారి గంగరాజు, న్యాయవాదులు భూషణ్ రెడ్డి, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న ప్రైవేట్ క్లినిక్‌లపై జిల్లా వైద్యాధికారుల దాడులు

**రాజన్నసిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహిస్తున్న వైద్య అధికారులు**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంతో పాటు రూరల్ చందుర్తీ రుద్రంగి కోనారావుపేట ఇళ్ళంత కుంట గంభీరావు పేట మండలంలోని పలు గ్రామాలలో నిబంధనలకు విరుద్ధంగా క్లీనిక్‌లను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యం చేస్తున్నారన్న కారణంతో జిల్లా వైద్య అధికారి రజిత ఆధ్వర్యంలో అధికారులు సిబ్బంది గురువారం తనిఖీలు నిర్వహించారు అనంతరం క్లినికులను సీజ్ చేశారు జిల్లా డిఎంహెచ్ఓ రజిత సిఐ వీరాప్రసాద్ ఎస్ఐ లు రెవెన్యూ అధికారులు పాల్గొని సీజ్ చేశారు తదితర అధికారులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పతంగుల పండుగ సంబరాలలో పాల్గొన్న భేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో యూత్ ఆధ్వర్యంలో ఘనంగా కైట్ ఫెస్టివల్ లి( పతంగుల పండుగ)లి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ సంక్రాంతి మరియు పతంగుల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. యువత క్రీడారంగాల్లో మరియు అదేవిధంగా పండగ సంబరాలలో మంచి ఆలోచనలతో ముందుకెళ్లాలని అన్నారు. మరి ముఖ్యంగా ఈ మాంజా దారం వల్ల చాలా మందికి గాయాలు అవుతున్నాయి, కొంతమంది ప్రాణాలు కూడా పోతున్నాయి కాబట్టి మనము మాంజా దారాలు మానివేయాలి సహజమైన మన పండుగలని ఆనందంగా గడుపుకోవాలి అని అన్నారు.అందరూ ఆనందంగా ఉండాలి ఎవరికి ఆపద కలగకూడదు ఈ ఆటల వల్ల అని యువతకు జాగరుకతను తెలియజేశారు. నేతాజీ నగర్ యూత్ ప్రెసిడెంట్ డీజే భవన్, రాజు, లవణాచారి, అశోక్, కృష్ణ, సుమన్, చారి, రఘు, సుబ్రహ్మణ్యం, శశాంత్, ప్రశాంత్, యూత్ సభ్యులు సంక్రాంతి పండుగ ఘనంగా నిర్వహించారు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజాసమస్యలు వెలికితీయడంలో అందరి మన్ననలు పొందిన పత్రిక నీలగిరివార్త

**నీలగిరివార్త క్యాలెండర్ ను ఆవిష్కరించినమునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్**





మునగాల: ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 16

మునగాల: నాడైనా నేడైనా ప్రజా సమస్యలను వెలికి తీయడంలో నీలగిరివార్త పాత్ర ప్రత్యేకమైనదని నిరంతరం ప్రజల పక్షాన నీలగిరి వార్త నిలుస్తుందని స్థానిక ఎస్సై బి ప్రవీణ్ కుమార్, పోలీస్ స్టేషన్లో నీలగిరివార్త దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆ పత్రిక మండల రిపోర్టర్ పాతకోట్ల నాగరాజుతో కలిసివారు గురువారం ఆవిష్కరించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నీలగిరివార్తపత్రిక ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి సమస్యలను పరిష్కారానికి కృషిచేసి ప్రజల మన్ననులు పొందడంలో ముందు వరుసలో ఉందన్నారు,కార్మిక,కర్షక, శ్రామిక,రైతుల,పేదలబడుగు బలహీనవర్గాలఅభ్యున్నతికి నీలగిరివార్తపత్రిక నిరంతరం కృషి చేయాలనిఆకాంక్షించారు,పత్రికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తాయని ప్రజలకు ప్రభుత్వాలకు మధ్యవారధిగా పత్రికలు వ్యవహరిస్తున్నారన్నారు, ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ. శ్రీనివాస్ రెడ్డి, ఎం.ఎస్.పి.జిల్లా ప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య,బి.ఎస్.పి. కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి మాతంగి ఏసుబాబు, ఎమ్మార్పీఎస్ మునగాల మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య, లంజపల్లి కోటయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో గత ప్రభుత్వం దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తామన్న జాగాలను ఇవ్వండి

**సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి కడారి రాములు**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలో గత ప్రభుత్వం దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తామని దళితుల జాగాలను లాక్కోవడం జరిగిందని వేములవాడ ఎల్లమ్మ పక్కన ఎస్సీలకు చెందిన జాగాలను బ్లాక్ లిస్టులో పెట్టడం జరిగిందని తిప్పాపూర్ భూదిద కుంటలో 33 ఎకరాల జాగా గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తే సాగు చేసుకుంటున్న వాటిని లాక్కోవడం జరిగిందని నాంపల్లి పల్లగుట్టలో ఎస్సీ ఎస్టీ మైనారిటీ కులాలకు చెందిన జాగాలను లాక్కోవడం జరిగిందని మర్రిపెల్లిలో దళితులకు ఇచ్చిన జాగాలను బ్లాక్ లిస్టులో పెట్టడం జరిగిందని వెంటనే రైతులకు దళిత మైనారిటీ కులాలకు ఇవ్వాలని కొండంచేరువులో 80 ఎకరాలు పోడు చెసుకుంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని వారిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని సనుగుల ఎస్టి లపైన పెట్టిన కేసులను పూర్తిస్థాయిలో ఎత్తివేసి పోడు జాగాలను పట్టాలు ఇవ్వాలని సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి కడారి రాములు డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే సర్వే చేసి రైతుల జాగాలను రైతులకు ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎల్ల. దేవరాజు కోరేపు శ్రీను కోరేపు క్రాంతి తుమ్మ లక్ష్మన్ పెంట మల్లయ్య తదితర సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా అవసరాలకు అనుగుణంగా వరద నీట్టి కాలువ నిర్మాణం చేపట్టాలి: కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



హయత్ నగర్ నీలగిరి వార్త (జనవరి 16):



హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గురువారం ఎల్. బి. నగర్ జోనల్ కమీషనర్ హేమంతా కేశవ్ పాటిల్ తో కలసి డివిజన్ లోని ఇంజాపూర్ రోడ్ జస్వాల్ ఫర్నిచర్ వద్దఉన్నటువంటి వరద నీటి కాలువను పరిశీలించారు. వరద నీటి కాలువకు కనెక్టివిటీ లేకపోవడంతో పరిసరాల్లో ఉన్నటువంటి పి %డ% టి కాలనీ, గజ్జి పుల్లయ్య కాలనీ మరియు పరిసర కాలనీలు వర్ష కాలంలో ముంపునకు గురవుతున్నాయని కార్పొరేటర్ జోనల్ కమీషనర్ హేమంతా పాటిల్ గారికి వివరించారు. అదేవిధంగా రానున్న వర్ష కాలంలో పైన వీలైనంత త్వరగా ఇంజాపూర్ రోడ్ జస్వాల్ ఫర్నిచర్ వద్ద నుండి మునుగనూర్ కల్వర్టు వరకు వరద నీటి కాలువ నిర్మాణం చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ యాదయ్య , డీఈ దామో దర్ , ఈఈ ఆశలత, ఏఈ హేము నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్, బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ , డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బిడ్డ క్రిష్ణ కిషోర్‌కు యం సి పి ఐ (యు )పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



జనవరి 10,11,12 తేదీలలో పుదుచ్చేరి, పాండిచ్చేరి లో జరిగిన జాతీయ సౌత్ జోన్ బాక్సింగ్ చాంపియన్షిప్ లో అండర్ -14 తెలంగాణ రాష్ట్రము తరపున పాల్గొని బ్రానజ్ సాధించిన మియాపూర్ చెందిన క్రిష్ణ కిషోర్, పొన్నకంటి దస్తగిరి, కవిత దంపతుల కుమారుని కు యం సిపిఐ (యు )పార్టీ ఆధ్వర్యంలో తాండ్ర రామచంద్ర భవన్ యం ఎ నగర్ లో ప్రజా సంఘాల నాయకులు కలిసి ఘనంగా సన్మానం చేసి,మా సహాయం ఎప్పుడు ఉంటుంది.ఇలాంటి మరెన్నో పతకాలు సాధించి ఉన్నంత స్థాయికి ఎదగాలని, కూడా ఉంటుంది, అభినందించారు. ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ వెనుకబడిన సామాజిక వర్గానికి చెందిన జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలో పాల్గొని కాంస్య పతకం సాధించిన క్రిష్ణ కిషోర్ లాంటి అట్టడుగు వర్గాల ఆణిముత్యాలను ప్రభుత్వం ఆర్థిక పరమైన వెసులుబాటును కల్పించాలని ప్రభుత్వం అట్టడుగు వర్గాల పిల్లలను దృష్టిలో పెట్టుకొని మెరుగైన శిక్షణ ఇచ్చి ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి,యం సీపీఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్,కార్యదర్శి వర్గ సభ్యులు ఇస్లావత్ దశరథ్ నాయక్,ఎ ఐ ఎఫ్ డి డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు అంగడి పుష్ప,, ఎ ఐ సి టీ యు గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్ర దానయ్య, ఆకుల రమేష్ శివాని,ఎ ఐ ఎఫ్ డి వై నాయకులు ,యం డి సుల్తానా బేగం,విద్యార్థి సంఘం నాయకులు శ్రీకాంత్, అరుణ్,రాజేంద్ర,వంశి, తదితరులు పాల్గొన్నారు..

## కేంద్ర ప్రభుత్వమా మీరు ఇచ్చిన హామీలు ఏమిటి నెరవేర్చిన హామీలు ఏవి?

**ఏఐఎఫ్ బి కన్వీనర్ సయ్యద్ తోపిక్ అలీ..**

కూకట్ పల్లి జనవరి 16 నీలగిరి వార్త



100 రోజుల్లో వెనక్కి తెస్తానన్న నల్ల ధనం ఏది.ప్రతి పౌరుడికి పంచుతాను అన్న 15 లక్షలు ఏవి.35 రూపాయలకు పెట్రోలు.. ఏది.రూపాయికి 40 డాలర్లు.ఏవి అని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ హైదరాబాద్ కన్వీనర్ సయ్యద్ తోపిక్ అలీ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఒక తలకు పది తలలు ఏవి పఠాన్కోట్ నిందితులు ఎక్కడ మాకు అధికారం వస్తే చొక్కా కాలరు పట్టుకుని లాక్కొస్తాం అన్నా దావూద్ ఇబ్రహీం ఎక్కడ అని ఆయన ప్రశ్నించారు.ముంబై మీద తీవ్రవాద దాడికి బాధ్యుడైన హాఫీజ్ సయిద్ తల ఎక్కడ.ప్రజాధనం పంది కొక్కుల్లాగా తిని హాయిగా దేశం నుండి పారిపోయిన మీ పార్టీ ఎంపి విజయ్ మాల్య ఎక్కడ.ప్రజాధనాన్ని కొల్లగొట్టి, వేల కోట్ల వ్యాపార సామ్రాజ్యాలు నిర్మించుకుని, హాయిగా విదేశాలలో జల్సా చేస్తున్న నీరవ్ మోడీ ఎక్కడ అని ఆయన ప్రశ్నించారు.మేహుల్ చోక్సీ ఎక్కడ. రైతు ఆదాయాన్ని పదిరెట్లు చేస్తానన్నారు.. ఎక్కడిదాక వచ్చింది.మేడ్ ఇన్ ఇండియా అని అమెరికాకి ఎగుమతి చేస్తాము అన్నారు.. ఎక్కడిదాక చేశారు.బేటీ బచావో అన్నారు... ఆడబిడ్డలను రేపులు చేసి చంపుతున్న మీ ఎం పి లకు, ఎంఎల్ఏ లకు శిక్షలేవి.బేటీ పడావో అన్నారు.ఎంతమంది ఆడబిడ్డలను చదివించారు.ఎన్ని బడులు కట్టారు.అని ఆయన అన్నారు.పౌరులకు నాణ్యమైన వైద్యం అందించడంలో మీరు సాధించినది ఏమిటి. రైతుల ఆత్మహత్యలు ఆప డానికి మీరు తీసుకున్న చర్యలు ఏమిటి.అవినీతిని నిర్మూలనించడానికి మీరు చేసిన ప్రయత్నాలు ఏమిటి. నత్త నడక నడుస్తున్న న్యాయ వ్యవస్థను గాడిలో పెట్టి పౌరులకు సత్వర న్యాయం అందించేందుకు.. మీరు తీసుకున్న చర్యలు ఏమిటి అని ఆయన ప్రశ్నించారు.ఒక్క పూట తిండితో జీవనం గడుపుతూ వస్తున్న 35% పేదలకు, రెండోపూట తిండిని కూడా దూరం చేస్తున్న ధరల పెరు గుదల సమస్యపై మీరు తీసుకున్న చర్యలు ఏమిటి ఈ దేశంలో గంటకు 4గురు మహిళలు లైంగిక వేధింపులకు గురి అవుతున్నారు.. రోజుకు 6 మంది అత్యాచారాలకు బాధితులుగా మారుతున్నారు.. వాటికి నివారణ చర్యలు ఏమిటి. సమాధానం చెప్పండి అని ఎన్నికల ముందు హామీలు ఇచ్చి నెరవేర్చని బిజెపి నేతలరా ఇకనైనా ప్రజల బాగోగులపై దృష్టి పెట్టండి అని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ హైదరాబాద్ కన్వీనర్ సయ్యద్ తోపిక్అలీ అన్నారు.

## బోనాల ఉత్సవాలకు మంత్రి సీతక్కను ఆహ్వానించిన నైటా

కూకట్ పల్లి జనవరి 16 నీలగిరి వార్త



మంత్రి సీతక్కను కలిసి అమెరికా బోనాల ఉత్సవాలకు ఆహ్వానించిన నైటా.నైటా నూతన అధ్యక్షురాలిగా ఎంపికైన వాణి ఏనుగును అభినందించిన మంత్రి సీతక్క న్యూయార్క్ తెలంగాణ తెలుగు సంఘం నైటా కొత్త అధ్యక్షురాలిగా ఎంపికైన వాణి ఏనుగును పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అభినందించారు. అమెరికా ప్రధాన నగరమైన న్యూయార్క్‌లో తెలుగువారికి ఓ సంఘం ఏర్పాటు చేయటంతో పాటు, తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను కొనసాగించేందుకు నైటా చేస్తున్న కృషిని మంత్రి సీతక్క అభినందించారు.హైదరాబాద్‌లో మంత్రి నివాసంలో జరిగిన కార్యక్రమంలో నైటా కొత్త కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. మహిళా శక్తికి ఆదర్శంగా నిలిచి, నైటా సేవలను మరింత విస్తృత పరచాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. వాణి ఏనుగుతో పాటు కుటుంబ సభ్యులను సన్మానించారు. రానున్న జూన్ లో నైటా తరపున న్యూయార్క్ లో జరిగే బోనాల ఉత్సవాలకు ముఖ్యఅతిధిగా హాజరుకావాలని మంత్రిని నైటా కార్యవర్గం ఆహ్వానించింది. ఇందుకు మంత్రి సీతక్క సుముఖత వ్యక్తం చేశారు.

## ఆలయ నిర్మాణ పనుల పరిశీలన



హయత్ నగర్ నీలగిరి వార్త (జనవరి 16):



రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం, తుర్కయాంజల్ పురపాలక సంఘం పరిధిలోని మునగనూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణం పనులను గురువారం పరిశీలించిన రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్‌ను కలిసిన సాయి కాలనీ ఫేస్ -2 కాలనీ వాసులు



హయత్ నగర్ నీలగిరి వార్త (జనవరి 16):

హయత్ నగర్ డివిజన్ లోని సాయి కాలనీ ఫేస్-2 సంక్షేమ సంఘం సభ్యులు గురువారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ని కాలనీలో నెలకొన్న సమస్యలపై వారి నివాసం లో కలసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శ్రీనివాసులు , సంక్షేమ సంఘం సభ్యులు వెంకన్న , రాజారావు , శేఖర్ రెడ్డి , ఇంద్రా రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపవద్దు

**ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం**




నీలగిరి వార్త, సూర్యాపేట:-

మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. స్థానిక ఈనాడు ఆఫీస్ వద్ద రోడ్డు భద్రతా మాసోత్సవల్లో భాగంగా వాహనదారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్‌శాఖ అనేక చర్యలు చేపడుతున్నా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని గుర్తుచేశారు. మైనర్లకు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇచ్చి రోడ్లపైకి పంపిస్తే భారీ జరిమానా తప్పదని హెచ్చరించారు. మద్యం సేవించిన కేసులు పునరావృతం అయితే వాహనాలను సీజ్ చేస్తామని,ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**హాజరైన కేంద్రసాహిత్య అకాడమీఅవార్డుగ్రహీత పసునూరి రవీందర్**

**ప్రజావాగ్గేయ కళాకారుడు చుక్కా రామనర్సయ్య"**

**మునగాలమండలఎస్సై ప్రవీణ్ కుమార్**







మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 16

మునగాల: మండలపరిధిలోని విజయరామపురంగ్రామంలో సంక్రాంతి సంబరాలు అంబేద్కర్ యువజనసంఘంఆధ్వర్యంలో బుధవారం రాత్రిఘనంగానిర్వహించారు,ఈకార్యక్రమానికి సభాధ్యక్షులుగా:అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కత్తి శ్రీను,అధ్యక్షతన సభ నిర్వహించారు, ముఖ్యఅతిథులుగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్,గారు ప్రజావాగ్గేయకళాకారుడు చుక్క రామనర్సయ్య, మునగాల ఎస్ఐ బి ప్రవీణ్ కుమార్,లు హాజరై మాట్లాడుతూ,చదువుకు దూరంగా చేసినటువంటి సమాజంలో నుండి చైతన్యవంతమైనటువంటి ఇలాంటి కార్యక్రమాలను అంబేద్కర్ యువజన సంఘం నిర్వహించడం చాలా అభినందనీయమని, ఇలాంటి గ్రామాన్ని ఎక్కడ చూడలేదని మాట్లాడుతూ అన్నగారి పోతున్నటువంటి సమాజంలో అట్టడుగు వర్గాలకు చెందినటువంటి ప్రతి ఒక్కరు కూడా అంబేద్కర్ గారి ఇచ్చినటువంటి రాజ్యాంగ ఫలాలనుఅనుభవించే దిశగా ప్రయాణం కొనసాగించాలని, అత్యున్నతమైనటువంటి స్థానాల్లో మహనీయుల యొక్క స్ఫూర్తిని తీసుకొని, ముందుకు సాగాలని వారు కొనియాడారు, చుక్క రామ నరసయ్య మాట్లాడుతూ,తన ఆట పాటతో సామాన్య జీవితాలకు వెలుగులు నింపే దిశగా తన ఆటను పాటను మాటనువినిపించి ప్రజలనుఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో,ఎం.ఈ.ఎఫ్. జాతీయప్రధానకార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు, బహుజనవిద్యార్థి సంఘంరాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ కత్తి వీరన్న, ఎం.ఎస్.పి.జిల్లాప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, మాజీసర్పంచ్ సోమపంగు సైదులు,మాజీఉపసర్పంచ్ కత్తి కోటయ్య, అంబేద్కర్ యువజన సంఘం గౌరవసలహాదారులు రెమిడల లింగయ్య, సోమపంగు రమేష్,అంబేద్కర్ యువజన సంఘంఉపాధ్యక్షులు పగడాల మునీందర్, కొత్తపల్లి సాయిరాం, సోమపంగు శివకృష్ణ, సోమ పంగు నాగరాజు, అంబేద్కర్ యువజన సంఘంసభ్యులుతదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా కేల్ బోల్ సీజన్ 5 పోస్ట్ ఆవిష్కరణలో పాల్గొన్న కిన్నెర హరికృష్ణ



దేవరకొండ నీలగిరి వార్త
నల్లగొండ జిల్లా కేంద్రంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి అధ్యక్షతన జాతీయ యువజన కాంగ్రెస్ ప్రతిష్టత్మకంగా తలపెట్టిన లి"యంగ్ ఇండియా కే బోల్" సీజన్-5 పోస్టర్ ఆవిష్కరణలో దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీల "పథకాలను" ప్రజలకు చేరేవిదంగా ప్రజలకు ప్రభుత్వం కి వారదిగా "యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని అన్నారు, అదే విదంగా కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానలను ఎండగట్టాలని, రాష్ట్రంలో ప్రతిపక్షాలు ప్రభుత్వం పైన చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని సూచించారు, "యంగ్ ఇండియా కే బోల్" కార్యక్రమం ద్వారా యువత లోని నైపుణ్యంను వెలికితీసి వారి ప్రతిభని గుర్తించడానికి ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడ సైదులు, దేవరకొండ మండల అధ్యక్షులు ముకురోజు రాజు, నేరేడుగొమ్ము మండల అధ్యక్షులు నీలం ఆంజనేయులు, డిండి మండల ఉపాధ్యక్షులు అడపాల రాంరెడ్డి లు పాల్గొన్నారు.

# "రైతుభరోసా పథకంసర్వే ప్రక్రియను పరిశీలించిన" జిల్లాఅదనపుకలెక్టర్ రాంబాబు



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 16
మునగాల:రాష్ట్రప్రభుత్వంఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసాపథకంలో భాగంగా గౌరవ జిల్లాకలెక్టర్ సూర్యాపేట గారి ఆదేశానుసారం, గురువారం మునగాల మండలంలోని మాధవరం, రేపాల, కలకోవా, గణపవరం రెవెన్యూ గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు నాలుగు టీములుగా ఏర్పడి వ్యవసాయానికి యోగ్యం కానీ భూములను గుర్తించే ప్రక్రియలో ఫీల్డ్ సర్వే,విచారణలు జరిపారు, ఈరైతు భరోసా సర్వే ప్రక్రియను సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ రాంబాబు, మాధవరం గ్రామంలో పరిశీలించి, ఎలాంటి తప్పులుజరగకుండా సర్వే 20వ తారీకు లోగా అన్ని 11 రెవెన్యూ గ్రామాలలో పూర్తి చేయాలి అని 21 నుండి 24 వరకు వ్యవసాయ యోగ్యం కాని భూముల జాబితాను,అలాగే గ్రామపంచాయతీ లలో కొత్త రేషన్ కార్డుల జాబితా ను సర్వే పూర్తి చేసి తుదిజాబితాను అన్ని గ్రామాల గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రచురించి,తుది జాబితా తయారు చేయాలనిఆదేశించడంజరిగింది.ఈసర్వేపరిశీలనకార్యక్రమంలో కోదాడ ఆర్డీవో సూర్య నారాయణ, మండల స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ సీఈవో శిరీష, తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, మండల వ్యవసాయఅధికారి బి రాజు, ఏ.ఈ.ఓ.భవాని, నాగు,రమ్య, రేష్మ,పంచాయతీకార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాధపురం గ్రామసిపిఎం, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గులపోటీలు

### బహుమతులుఅందజేస్తున్న ఐద్వా జిల్లాకమిటీసభ్యురాలు ఎస్కే ఖాజాబీ



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 16

మునగాల:మండల పరిధిలోని జగన్నాపురం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సిపిఎం ఐద్వా డివైఎఫ్ఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగినది,ఈ కార్యక్రమానికి ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు ఎస్కే. ఖాజాబీ, పాల్గొనిముగ్గుల పోటీలనుప్రారంభించడం జరిగినది.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగాపార్టీమండల కార్యదర్శి బుర్రిశ్రీరాములు,ఐద్వా జిల్లాకమిటీ సభ్యురాలుత్రివేణి. బచ్చలకూరి మంగమ్మ.పార్టీజిల్లా కమిటీసభ్యులు జిల్లేపల్లి నరసింహారావు, ఎస్కే సైదా బచ్చలకూరి స్వరాజ్యం, పార్టీ మండల కార్యవర్గ సభ్యులు వీరబోయిన వెంకన్న మండల కమిటీ సభ్యులు వెంపటి వీరబ్రహ్మం మండవ వెంకటాద్రి శాఖ కార్యదర్శులు భూతం వెంకన్న దైద సైదులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులుకాసాని కిషోర్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోదు, డివైఎఫ్ఐ నాయకులు ఎస్కే ఖాదరు, మహిళా సంఘం మండల కమిటీ సభ్యురాలు వెంపటి మైసమ్మ గ్రామ మహిళా సంఘంకమిటీ సభ్యురాలు దొడ్డి సుభద్ర ఎస్కే మీరా బొల్లం తిరపమ్మ. శ్రీదేవి.పద్మ .వీరమ్మ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం నాయకులకు సన్మానం

**మరిన్ని పదవులు అధిరోహించాలి**
**పద్మశాలి సంఘం బలోపేతానికి కృషి చేయాలి**
**సంఘటితం ఐక్యతే పద్మశాలీల బలం**
**దేవరకొండ నుండి అఖిల భారత స్థాయిలో పద్మశాలి సంఘం నాయకులు**
**రాష్ట్రస్థాయిలో మరికొందరు**
**పద్మశాలీల సమస్యలను రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో తీసుకెళ్లాలి**
**ఘనంగా సన్మానించిన పట్టణ పద్మశాలి నాయకులు**
**శిరందాసు కృష్ణయ్య ను ఏలే యాదయ్యను శాలువాతో సత్కరించిన మాకం చంద్రమౌళి**





దేవరకొండ నీలగిరి వార్త
పద్మశాలీల సమస్యల పరిష్కారం కోసం దేవరకొండ పట్టణానికి చెందిన పద్మశాలి ముద్దుబిడ్డలు జాతీయ రాష్ట్ర స్థాయిలో ఎన్నికై పద్మశాలీలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నట్లు దేవరకొండ పట్టణ పద్మశాలి సంఘం సోదరులు మాకం చంద్రమౌళి ఆధ్వర్యంలో ఇటీవల అఖిలభారత పద్మశాలి సంఘం కార్యదర్శిగా ఎన్నికైన ఏలే యాదయ్య ను తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు సిరందాసు కృష్ణయ్య ను గురువారం ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఆధ్యాత్మిక సేవ లో తరిస్తున్న కృష్ణయ్య యాదయ్యలు దేవరకొండ పద్మశాలి సంఘానికి దిక్సూచిగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిని అంజన్ కుమార్ పున్న వెంకటేష్ నేత తదితరులు ఉన్నారు.

# మాజీ సర్పంచ్ మీసాల కాశయ్య కుటుంబాన్ని పరామర్శించిన జూలకంటి





నీలగిరి వార్త పాలకీడు
మాజీ ఎమ్మెల్యే సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పాలకీడు మండల కేంద్రంలో ఇటీవల ఆకస్మికంగా మరణించిన సిపిఎం నాయకులు మాజీ సర్పంచ్ కాశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతిని తెలియజేస్తూ పరామర్శించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ నాయకుని గా పాలక వీడు సర్పంచిగా ఆయన చేసిన సేవలు గ్రామ అభివృద్ధి చేసిన కృషిని ఆయన కొనియాడారు కాశయ్య లేని లోటు సిపిఎం పార్టీకి తీరని లోటు అని సిపిఎం పార్టీ వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు.
అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు
పేద ప్రజలపై పన్నుల బారాలను వేస్తూ సంపన్నులకు రాయితీలు ఇస్తున్న బిజెపి మోడీ ప్రభుత్వంకేంద్రంలో మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చి ఏడు నెలల వుతున్న ఏ ఒక్క సమస్యలను పరిష్కరించకుండా బరి తెగించి ప్రజలపై ద్వారాలు వేస్తూ సంపన్నులకు రాయితీలు ఇస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతున్నదని ఆయన అన్నారు ప్రజల సంపదను కొల్లగొట్టి కొద్దిమంది బడా కార్పొరేట్ వ్యక్తులకు చేయడానికి పూనుకున్నారని ఆయన మండిపడ్డారు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో రోజురోజుకీ దేశంలో పేదరికం నిరుద్యోగం అసమానతలు పెరిగిపోతున్నాయని ప్రశ్నించే వారి గొంతు నొక్కడం దాడులు చేయడం పరిపాటిగా మారిందని ప్రజలకు రక్షణ లేకుండా పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారులకు వచ్చి 13 మాసాలు అవుతున్న ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అమలు చేస్తున్న హామీలు కూడా అరకొరగానే ఉన్నాయని అన్నారు పేద ప్రజలు రేషన్ కార్డుల కొరకు ఇండ్ల స్థలాల కొరకు పక్క గృహాల కొరకు పింఛన్లు పెంచాలని అందరికీ విద్యా వైద్యం అందించాలని వాటి కొరకు అర్హులైన ప్రజలు ఎదురుచూపులు చూస్తున్నారని ఆయన అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజెంట్ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరించాలని రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి పాటుపడాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్ మండల నాయకులు గుర్రం ధన మూర్తి మాతంగి ఏసురత్నం ఎర్రెడ్ల మల్లారెడ్డి దిద్దకుంట పురుషోత్తం రెడ్డి తోరికొండ వెంకటేశ్వర్లు నన్నెపంగా రమేష్ దిద్దకుంట్ల రాంరెడ్డి కొండా పెద్ద ఎల్లయ్య పొదిల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ అభివృద్దే ధ్యేయంగా పని చేయాలి

### ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి
### పిసిసి సభ్యులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి





నీలగిరి వార్త, సూర్యాపేట:-
పెద్దగట్టు జాతర ప్రాముఖ్యతను కాపాడేందుకు కృషి చేయాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పిసిసి సభ్యులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. గురువారం నాడు దురాజ్ పల్లి లింగమంతుల దేవాలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం లో వారు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ లో రెండవ అతిపెద్ద జాతర అయిన పెద్ద గట్టుకు ఐదు రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నదని అన్నారు. నూతన కమిటీ జాతర కోసం ఏర్పడ్డ కమిటీ కాదని, పూర్తి స్థాయిలో పెద్దగట్టు అభివృద్ధి కోసం ఏర్పడ్డ కమిటీ అని తెలిపారు. ప్రతి పౌర్ణమికి భక్తులు ఉండేందుకు గుట్ట మీద వసతికి ఏర్పాటు చేయాలని చెప్పారు. పెద్దగట్టు లింగమంతుల స్వామి దేవస్థానాన్ని అభివృద్ధి చేసిన ఘనత రాంరెడ్డి దామోదర్ రెడ్డిదేనని అన్నారు.
సీసీ రోడ్లు,హాల్ నిర్మాణం రాంరెడ్డి దామోదర్ రెడ్డి హయాం లోనే జరిగిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పెద్దగట్టుకు నిధులు మంజూరు చేసిన ఈ రోజు వరకు జీరో బ్యాలెన్స్ ఉండటం దురదృష్టకరమని చెప్పారు.
శిలాఫలకాలకు పార్టీ రంగులను వేసిన ఘనత గత పాలకులు చేశారని అన్నారు. పెద్దగట్టు లింగమంతుల స్వామి దేవాలయ కమిటి చైర్మన్‌గా పోలెబోయిన నర్సయ్య యాదవ్, వైస్ చైర్మన్‌గా పోలెబోయిన నరేష్ పిళ్లే , కమిటీ సభ్యులుగా కుర్ర సైదులు,వీరబోయిన సైదులు, సిరిపంగి సైదమ్మ, మెంతబోయిన లింగస్వామి, మెంతబోయిన చిన్న మల్లయ్యలు దేవాలయం వద్ద గురువారం నాడు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భద్రత నియమాలను పాటించాలి. ఎస్ ఐ డి అనంత రాములు



ముదిగొండ నీలగిరి వార్త జనవరి 16.
ప్రతి వాహనదారుడు భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఎస్సై డి.అనంతరాములు అన్నారు.రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ముదిగొండ ప్రధాన సెంటర్‌లో వాహన దారులకు ఏర్పాటు చేసిన అవగహన కార్యక్రమంలో ఎస్సై డి.అనం తరాములు మాట్లాడుతూ వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. కాబట్టి వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరి హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్ధాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని,ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు.
హెల్మెట్ ధరించిన వాహనదారులని పోలీస్ సిబ్బంది అభినందించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ఎస్డి అబ్దుల్ ఖలీక్, సూర్యనారాయణ సిబ్బంది లక్ష్మణ్ నాయక్, గోపి, రాజు,చిన్నాతదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి పరీక్షా శిబిరం



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త
ది 18. 01.2025 శనివారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయం లో (భద్రాచలంలోని పాత ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా) వరంగల్ శరత్ మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారు ఈ కంటి పరీక్షలలో కేటరాక్టు కలిగినటువంటి వారిని వరంగల్ ఆసుపత్రి వారి సొంత వాహనములలో వరంగల్ ఆసుపత్రికి తీసుకువెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తారు అంతేకాక వారికి ఉచిత మందులు, ఉచిత భోజన వసతి సౌకర్యము కల్పిస్తారు కావున ఈ శిబిరమునకు వచ్చినప్పుడు తప్పనిసరిగా హెల్త్ కార్డు తీసుకుని రావాల్సిందిగా ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు. ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్. కోశాధికారి డి కృష్ణమూర్తి తెలియపరిచారు. కావున రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు ఉపాధ్యాయులు ఉద్యోగులు హెల్త్ కార్డు కలిగిన పోలీసులు. జర్నలిస్టులు మరియు హెల్త్ కార్డు పై ఆధారపడిన వారి కుటుంబ సభ్యులు కూడా (హెల్త్ కార్డు కలిగిన) అర్హులే. మరియు ఉచిత పరీక్షలకు మాత్రమే తెల్ల రేషన్ కార్డు కలిగిన వారు అర్హులు. బందు వెంకటేశ్వరరావు అధ్యక్షులు కేఎస్ఎల్వీ ప్రసాద్ ప్రధాన కార్యదర్శి. డి కృష్ణమూర్తి కోశాధికారి, తదితరులు పాల్గొన్నారు.

# రాపత్తు ఉత్సవాలు





భద్రాచలం టౌన్ నీలగిరి వార్త
భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో జరుగుతున్న రాపత్తు ఉత్సవాలలో ఈరోజు రామాలయం రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి సన్నిధిలో రాపత్తు ఉత్సవం.

# రేపటి నుండి పోలీస్ క్రీడలు ప్రారంభం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
వరంగల్ పోలీస్ కమిషనరేట్ మూడవ వార్షిక గేమ్స్ స్పోర్ట్స్ మీట్ రేపటి నుండి ప్రారంభం ఉదయం పది గంటలకు హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో అవుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఓ ప్రకటన తెలియజేసారు. రేపటి నుండి మూడు రోజుల పాటు జరిగే ఈ పోలీస్ క్రీడల్లో సెంట్రల్ జోన్, వెస్ట్ జోన్, ఈస్ట్ జోన్ తోపాటు, పోలీస్ అనుబంధ విభాగాలు, ఆర్మడ్ రిజర్వ్ విభాగాలకు పోలీస్ క్రీడాకారులు 12 క్రీడాంశాల్లో పోటీ పడుతారని. ఈ పోటీల్లో విజేతలు నిలిచిన పోలీస్ క్రీడాకారులకు క్రీడల ముగింపు రోజున బహుమతి ప్రధానం చేయడంతో పాటు వచ్చే నెలలో కరీంనగర్ లో నిర్వహించబడే రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడ పోటీల్లో పాల్గొంటారు. ఈ క్రీడా పోటీలను అత్యధిక సంఖ్యలో ప్రజలు తిలకించి పోలీస్ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఈ క్రీడలను విజయవంతం చేయాల్సిందిగా పోలీస్ కమిషనర్ తెలిపారు.

# లక్ష డబ్బులు వెయ్యి గొంతుకల బహిరంగ సభ అవగాహన సదస్సు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
కళాభివందనాలు గురువారం మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు కార్యక్రమంలో భాగంగా గిద్దె రాం నరసయ్య ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బరిగల బాబు వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ల సునీల్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కళాకారుల విభాగం ప్రధాన కార్యదర్శి పోలేపాక సందీప్ అధ్యక్షతన దూపకుంట గ్రామంలో ఫిబ్రవరి 7వ తారీఖున నిర్వహించే భారీ బహిరంగ సభ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష డబ్బులు వెయ్యి గొంతుకల సారాంశాన్ని వివరిస్తూ ఫిబ్రవరి 7 తారీఖు నాడు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అన్న పిలుపుమేరకు ప్రతి ఇంటి నుండి ఒకరు సంకన డప్పు వేసుకొని సద్ది కట్టుకుని వెళ్లాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్తంభంపల్లి వాస్తవ్యులు కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు ఆకుల మధు పటేల్ లక్ష డబ్బులు 1000 గొంతుకల కార్యక్రమానికి మద్దతిస్తూ తన తండ్రి జ్ఞాపకార్థంగా ధూప కుంట డప్పు కళాకారులకు 12 డప్పులను దూపకుంట గ్రామ %వీర్రా% సీనియర్ జిల్లా నాయకులు ఆకులపల్లి బాబు గారి కోరిక మేరకు అడగగానే 12 డప్పులను బౌకరణగా ఇవ్వడం జరిగింది.

# రేషన్ కార్డుల సర్వే ప్రారంభం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే, రేషన్ కార్డుల సర్వే 21 డివిజన్ లోని పలు ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ ఫుర□న్ ఆధ్వర్యంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖమంత్రి వర్యులు శ్రీమతి. కొండా సురేఖ – మురళిధర్ రావ్ అదేశాల మేరకు గురువారం ఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ రేషన్ కార్డు సర్వే కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు అడిషనల్ కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్ కృష్ణా రెడ్డి , టాక్స్ ఆఫీసర్ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సోహెల్, వార్డ్ ఆఫీసర్స్ ఎల్లేశం రెవెన్యూ సిబ్బంది కలిసి స్థానిక కార్పొరేటర్ ఎండీ పురా□న్ అర్హులైనా నిరుపేదల కుటుంబాల ఇంటింటికి తిరుగుతూ ఇందిరమ్మ యాప్ ద్వారా వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఎండీ పురా□న్ మాట్లాడుతూ అర్హులైన పేదలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందించేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సమన్వయంతో చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ ప్రావిణ్య.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్ అండ్ బి, పోలీసు, రవాణా, వైద్య ఆరోగ్య, మున్సిపల్, ఇతర శాఖల అధికారులతో డిస్ట్రిక్ట్ రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సమావేశంలో ఆయా శాఖల ఆధ్వర్యంలో రోడ్డు సేఫ్టీకి తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. రోడ్డు సేఫ్టీకి తీసుకోనున్న ముందస్తు చర్యల వివరాలను గురించి వెల్లడిరచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఆర్అండ్ బి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. కడిపికొండ ఆర్ఓబి నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో గూడెప్పాడు వరకూ కొనసాగుతున్న పనులను పూర్తి చేసేందుకు ఆర్ అండ్ బీ అధికారులు కృషి చేయాలన్నారు. కటాక్షపూర్ వద్ద పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇక వడ్డేపల్లి జంక్షన్ నుండి గోకుల్ నగర్ వరకు సిగ్నల్స్ పనిచేసేవిధంగా, విద్యుత్ లైట్లు వెలిగే విధంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ రహదారుల శాఖ గుడిపాడు జంక్షన్ వరకు రోడ్డు పనులను పూర్తి చేయాలి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వడ్డేపల్లి చర్చి సిగ్నల్స్ పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని, విద్యుత్తు లైట్లు వెలిగే విధంగా చర్యలు




చేపట్టండి. రోడ్డు విస్తరణ పనులను త్వరగా పూర్తి చేయాలి. బ్లాక్ స్పాట్స్ వద్ద చర్యలు చేపట్టాలని, తరచుగా ప్రమాదాలు జరుగుతున్న చోట్ల వాలంటీర్ల్లు లను నియమించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని, పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు.

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర%ఝ%రీ మాట్లాడుతూ రోడ్డుప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. యువత ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించే విదంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రోజురోజుకు వాహనాల వినయోగం పెరుగుతున్నందున అదే స్థాయిలో ట్రాఫిక్ పెరుగుతుందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా, ప్రయాణిస్తే ఎదురయ్యే ప్రమాదల పట్ల సమాజంలో అవగాహన పెరగాలన్నారు. ట్రాఫిక్ పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని. ట్రాఫిక్ అంశాల పట్ల యువతలో చైతన్యం రావాలన్నారు. ప్రమాదాల బారిన పడిన వారిని గోల్డెన్ అవర్ గురించి తెలియాలన్నారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవేర్నెస్ పై అవగాహన కల్పించాలన్నారు. పోలీస్ శాఖ రవాణ, ఆర్టీసీ, ఆర్ అండ్ బి, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు భద్రత నియమాలకు సంబంధించి అమలు చేయడంలో అన్ని శాఖల బాధ్యత ఉంటుందని, రోడ్లకు ఇరువైపులా రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మున్సిపల్ శాఖ పోలీస్ శాఖకు సహకరించాలన్నారు.

సమావేశంలో గ్రేటర్వరంగల్ నగరపాలక సంస్థ కమీషనర్ అశ్విని తానాజీ వాఖడే, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, అదనపు డి.సి.పి సలిమా, ఆర్అండ్బి ఇఇ సురేష్, ట్రాన్స్పోర్టు, ఆర్.అండ్.బి, పోలీసు శాఖల, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐ.టి.ఐ పాస్ అయిన అభ్యర్థులకు శుభవార్త



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

ఐ.టి.ఐ పాసైన అభ్యర్థులకు జిల్లా పరిధిలోని వివిధ పరిశ్రమలలో అప్రెంటిషిప్ మేళ, ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిషిప్ మేళ ప్రభుత్వ ఆర్. ఐ. టి. ఐ భద్రాచలం, కృష్ణ సాగర్ నందు నిర్వహించుటకు నిర్ణయించడమైనదని ఆర్. ఐ.టి.ఐ కృష్ణ సాగర్ ప్రిన్సిపాల్ ధర్మచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందు నిమిత్తం ఐ.టి.ఐ పాస్ అయిన అభ్యర్థులు అందరూ ముందుగా వారి పేరు నమోదు చేసుకొని నకలు కాపిని ఒక బయోడేటా ఫామ్ను మరియు సంబంధిత విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు కూడా జత చేసి అప్రెంటిషిప్ మేళాకు హాజరు కావాలని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రభుత్వ/ప్రైవేట్ ప్రధానాచార్యులు మరియు పరిశ్రమల యాజమాన్యాల వారు తమ పరిధిలోని అప్రెంటిషిప్ ఖాళీల వివరాలతో ఈనెల 20 ఉదయం పది గంటలకు ప్రభుత్వ ఆర్. ఐ. టి. ఐ భద్రాచలం కృష్ణ సాగర్ నందు హాజరుకావాలని అన్నారు. కావున ఐ.టి.ఐ పాస్ అయిన అభ్యర్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# మాదిగలకు అండగా ఉంటానన్న ముఖ్యమంత్రి రేవంతన్న

## డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ఢిల్లీలోని ఇందిరా పర్యావరన్ భవన్లో తెలంగాణలో ఉన్న వివిధ సమస్యల పరిష్కారం గురించి కేంద్ర మంత్రులను కలిసిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రివర్యులు కొండ సురేఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గార్లతో కలిసి కలవడం జరిగింది . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం వెంటనే జనాభా దామాషా ప్రకారం వర్గీకరణకు అనుకూలమని నిండు అసెంబ్లీలో చెప్పినారు ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నారు. కాని కొందరు బిజెపి నాయకులు , కొందరు బిజెపితో పొత్తు పెట్టుకున్న నాయకులు, కొందరు కన బడకుండా బీజేపీ తో రాయబారాలు నడిపే నాయకులు , కొందరు బీజేపీ మనువాద తొత్తులు వర్గీకరణ పేరుతో కాంగ్రెస్ పార్టీ పైన, రేవంత్ రెడ్డి పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాదిగ తీవ్రంగా హెచ్చరించారు. మాదిగలకు అన్ని



రకాలుగా తోడుంటానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా పోలీట్ బ్యూరో చైర్మన్ రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ కొమ్ముల బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు పోటెత్తిన ఎర్ర బంగారం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్కు గురువారం ఐదు రోజుల సెలవుల అనంతరం మార్కెట్ కు పోటెత్తిన ఎర్ర బంగారం వరుస సెలవులతో మార్కెట్ బంధు ఉండడం గురువారం నాడు వేల సంఖ్యలో మార్కెట్కు రైతులు మిర్చి తీసుకొచ్చారు. వ్యవసాయ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి పోలేపాక నిర్మల క్రయ విక్రయాలకు అనుమతి ఇచ్చారు.

# ఫీల్డ్ సర్వేలో పాల్గొన్న తహశీల్దార్, ఎంపీఓ, ఏవో



ముదిగొండ నీలగిరి వార్త జనవరి 16

ముదిగొండ మండల పరిధిలోని గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు కొత్త పథకాలు నేటి నుంచి ఫీల్డ్ సర్వే జరుగుతుండడంతో సర్వే సమగ్రంగా నిర్వహిస్తున్నారా లేదా అని వెంకటాపురం, ఖాణాపురం,న్యూ లక్ష్మీపురం తదితర గ్రామాలలో ఇంటింటికీ తిరుగుతూ సర్వే ని పరిశీలించిన తహశీల్దార్ సునీతా ఎలిజిబెత్, ఎంపీఓ వాల్మీకి కిషోర్,మండల వ్యవసాయాధికారి వేణు యాదవ్ ఉన్నారు.

# కోటక్ బిజ్ ల్యాబ్స్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ ఆవిష్కరణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ ప్రారంభ ఆదాయ దశ స్టార్టప్లకు సాధికారత కల్పించే లక్ష్యంతో తన సీఎస్ఆర్ ప్రయత్నాల క్రింద ఓ నూతన కార్యక్రమం అయిన కోటక్ బిజ్ ల్యాబ్స్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ను ప్రారంభించింది. స్టార్టప్ వృద్ధి సవాళ్లను అధిగమించడానికి, వాటి వ్యాపారాలను సమర్థవంతంగా పెంచుకోవడంలో సహాయపడటానికి ఈ ప్రోగ్రామ్ రూపొందించబడింది. ఐఐఎంఏ వెంచర్స్, ఎస్ఎస్ఆర్ఫి ఈఎల్, టి–హబ్ టాప్ ఇంక్యుబేటర్ల సహకారంతో, మెంటర్షిప్, మార్కెట్ యాక్సెస్, అడ్వైజరీ సహకారంతో సహా తగిన యాక్సిలరేషన్ కార్యక్రమాలను కోటక్ బిజ్ ల్యాబ్స్ అందిస్తుంది. ఈ సందర్భంగా కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, సీఎస్ఆర్, ఈఎస్‌జీ హెచ్–హిమాన్షు నివ్సర్కర్ మాట్లాడుతూ, “ప్రారంభ దశ స్టార్టప్ నుండి అభివృద్ధి చెందుతున్న వ్యాపారం వరకు ప్రయాణం సవాళ్లతో కూడుకున్నది. స్టార్టప్లకు తమ వృద్ధిని వేగవంతం చేయడానికి నిధులకు మించి ప్రత్యేక మద్దతు, మార్గదర్శకత్వం, వ్యూహాత్మక భాగస్వామ్యం అవసరమని కోటక్ లో మేం గుర్తించాం. కోటక్ బిజ్ లాబ్స్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ భారత దేశంలో స్వయం ఉపాధి సెగ్మెంట్ స్ఫూర్తిని పెంపొందించడంలో కోటక్ మహీంద్రా బ్యాంక్ నిబద్ధతకు నిదర్శనం. ఈకార్యక్రమం ఆశావహ భారతీయుల కలలకు స్ఫూర్తినిచ్చేందుకు, వినూత్నతలను ముందుకు నడపడానికి, స్వయం ఉపాధి కోసం ఒక బలమైన వ్యవస్థను రూపొందించడానికి కోటక్ దృక్పథానికి అనుగుణంగా ఉంటుంది. టాప్ ఇంక్యుబేటర్ల సహకారంతో, కోటక్ బిజ్ లాబ్స్ 1000 స్టార్టప్లను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశ ఆవిష్కరణలు, ఉద్యోగాల సృష్టి, ఆర్థిక శ్రేయస్సుకు దోహదపడే తదుపరి పరిశ్రమ నాయకులకు మద్దతు ఇవ్వడానికి అవసరమైన వనరులను అందిస్తుంది” అని అన్నారు.

# నేడు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడి రాక



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

షెడ్యూల్డ్ కులాల పరిరక్షణకు నియమించబడిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ నేడు (శుక్రవారం) వరంగల్ నగరానికి రానున్నారని జిల్లా కలెక్టర్ డా.సత్య శారద నేడొక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీలకు కల్పించిన హక్కులు, రక్షణ అమలు, బాధితుల కుటుంబానికి చెల్లించే బకాయిలపై కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మ. 2 గం.లకు సంబందిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్థారని తదుపరి మీడియా ప్రతినిధులతో నిర్వహించే సమావేశం (ప్రెస్ మీట్ )లో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు.

# పాలకవర్గం నిర్లక్ష్యం వల్లే మార్కెట్లో అగ్ని ప్రమాదం



ఖమ్మం నీలిగిరి వార్త బ్యూరో జనవరి 16

అఖిల భారత ఐక్య రైతు సంఘం

ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లో పాలకవర్గం ,అధికారుల నిర్లక్ష్యం వల్లే అగ్ని ప్రమాదం సంభవించిందని, అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకెఎస్) రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య అన్నారు. ఈరోజు గురువారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో అగ్ని ప్రమాదంలో కాలిన పత్తిని అఖిలభారత ఐక్య రైతు సంఘం ప్రతినిధి వర్గం పరిశీలించింది. ఈ సందర్భంగా గుర్రం అచ్చయ్య మాట్లాడుతూ మార్కెట్లో రైతు పంటకు రక్షణ కరువైందని అనేక పర్యాయాలు పాలకవర్గాల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సరైన చర్యలు చేపట్టకపోవడం వల్లనే నేడు ఈ సంఘటన జరిగిందని అన్నారు. మార్కెట్లో సెక్యూరిటీ వ్యవస్థ సరిగా లేనందున అలాగే మార్కెట్ కు కేటాయించిన ఫైర్ ఇంజన్ ను ఇక్కడ ఉంచకపోవడంతో గతంలో గాని, ఇప్పుడు గాని ఈ ప్రమాదం భారీగా జరిగిందని ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడంలో పాలక పక్షం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు .ఇప్పటికైనా అధికారులు స్పందించి మార్కెట్లో రైతు పంటకు పూర్తి రక్షణ చర్యలు చేపట్టాలని, మార్కెట్లో వ్యాపారుల పత్తిని ఎక్కువకాలం యార్డుల్లో నిలువ లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జరిగిన సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని, కాలిపోయిన పత్తి నష్టాన్ని అంచనా వేసి తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ ప్రతినిధి బృందంలో గుర్రం అచ్చయ్య తో పాటు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి కోలేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లాలో వేల గొంతులులక్ష డప్పుల పిలుపు కోసం నేతలు పిలుపు చాట్ల హనుమంతు సిద్దుల రవి



నీలగిరి వార్త భద్రాద్రి

కొత్తగూడెం జిల్లా రామవరం పట్టణంలో మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎస్సీ వర్గీకరణకు సంపూర్ణ మద్దతు వ్యక్తమైంది. అని ప్రఖ్యాత విద్యావేత్త, అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత సిద్దెల రవి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ప్రజాస్వామ్య, అభ్యుదయ,వాదులు పలు సంఘాల నేతలందరు ఫిబ్రవారి 7.నా హైదరాబాద్ లో జరుగ బొవ్వ సభలో పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ సమా వేశం. ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి మరింత బలాన్ని ఇస్తుందని అభిప్రాయపడ్డారు. చాట్ల హనుమంతు మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా కొనసాగుతున్న శాంతి యుత, రాజ్యాంగబద్ధమైన ఉద్యమం అని తెలుపూతు రాష్ట్రాల్లోనే సామాజిక న్యాయానికి ఏం.ఆర్.పి.ఎస్ దిక్సూచి అని అభిప్రాయపడ్డారు. ఈ ఉద్యమం పలు సామాజిక సమస్యలపై ప్రభుత్వాలను కదిలించి అనేక మార్పులను తీసుకు వచ్చిందని మరొక్క మారు గుర్తు చేశారు. తక్షణం వర్గీకరణ అమలుకు సుప్రీంకోర్టు తీర్పు ను అనుసరించి ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని, దీనికి అన్ని వర్గాల మద్దతు ఉందని అన్నారు మోదుగు జోగారావు మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే “వేల గొంతులు–లక్ష డప్పుల” సాంస్కృతిక కార్యక్రమానికి బహిరంగ సభకు ప్రజల మద్దతు కూడా గట్టలని ప్రతి ఇంటి నుండి ఒక్క డప్పు మరియు మనుషులు రావాలని దానికి గాను తన వంతు బాధ్యతలను నేను స్వీకరిస్తానని సభ ముఖంగా తెలిపారు ఈ కార్యక్రమంలో డప్పు కుమార్ తన యుక్క డప్పు దరువులతో సభను రక్తి కట్టించారు ఈ కార్యక్రమం కు సలిగంటి బాబు మాట్లాడుతూ తనవంతు గా ఎటువంటి బాధ్యతలు ఇచ్చినా సభకు సహకరిస్తానని కృతజ్ఞతలు తెలిపారు

సభలో పాల్గొన్న ప్రముఖులు

తూముల శ్రీనివాస్, సంకుబాపన అనుదీప్, దూడల బుచ్చయ్య, బాణోత్ బిక్కులాల్, కొయ్యడ వెంకటేశ్వర్లు, వేల్పుల భాస్కర్, సిద్దెల హుస్సేన్,మల్లారం కోమర్న చర్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారూ.

# ముదిగొండ గ్రామపంచాయతీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



ముదిగొండ నీలగిరి వార్త జనవరి16.

తెలంగాణ స్టేట్ గ్రామపంచాయతీ కారోబార్ సిబ్బంది వర్కర్స్ యూనియన్ నూతన క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమం ముదిగొండలో జరిగింది. ముదిగొండ ఎంపీడీఓ ఎస్ శ్రీధర్ స్వామి ఎంపీ ఓ వాల్మీకి కిషోర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచా యతీ సిబ్బంది జాలరామయ్య, జిడుగు నాగేశ్వరరావు, నెల్లూరు ప్రదీప్, బొడ్డు శ్రీహరి, పల్లపాటి శ్రీకాంత్, అనుముల మహేందర్, జిల్లా నాగరాజు, పుట్ట శ్రీనివాస్ మరియు తుపాకుల సైదులు పాల్గొన్నారు.

# మిల్స్ కాలని “ఎస్సై” కి తప్పిన పెను రోడ్డు ప్రమాదం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ మిల్స్ కాలనీ పోలీసు స్టేషన్ లో ఎస్సైగా పనిచేస్తున్న సురేష్, కొత్తకొండ వీరభద్రస్వామిని దర్శించుకునేందుకు వెళుతుండగా ప్రమాదం. కొత్తపల్లి శివారులో టిప్పర్ను తప్పించబోయి పల్టీలు కొడుతూ పొలాల్లోకి దూసుకెళ్లిన కారు. ఎస్సై క్షేమంగా ఉన్నట్లు తెలిపిన అధికారులు.